వార్తసంధ్య

తెలుగు దిన పత్రిక

నిజం నిర్భయంగా మీ ముందుకు...

Published From : Rangareddy VOLUME : 01 Issue : 298 Saturday, 17-10-2026 Editor : Seggem Kiran Kumar Pages : 08 Price : 6/-

Hyderabad, Mahbubnagar, Medak, Nalgonda, Nizamabad, Adilabad, Karimnagar, Warangal, Khammam, Bhadradri Kothagudem , Mahabubabad, Medchal--Malkajgiri, Yadadri Bhuvanagiri, Suryapet, Siddipet

కోర్సు మధ్యలో ఫీజులు పెంచరాదు



7

జెన్‌జీ నిరసనలతో ఒత్తిడిలో మోదీ సర్కార్!



7



ఢిల్లీలో మళ్లీ టెన్షన్

- సీజేపీ నేత అభిజీత్ దీప్, ఏఐఎస్పీ చీఫ్ నేహా బోరా నిర్బంధం
- 150 మందికిపైగా ఆందోళనకారుల అదుపులోకి
- సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసనలు
- నేతల అరెస్టులకు నిరసనగా కదం తొక్కిన సంఘాలు
- కన్నాట్ ప్లేస్ సెంట్రల్ పార్క్ చుట్టూ భారీ బందోబస్తు
- టియర్ గ్యాస్, వజ్ర వాహనాలతో పోలీసుల అప్రమత్తత
- 'నేను ఏ చట్టాన్ని ఉల్లంఘించాను?' అని దీప్ ప్రశ్న

02

'లెహ్రా దో తిరంగా' ఆందోళనను అడ్డుకున్న పోలీసులు

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా, తమ నేతల అరెస్టులకు నిరసనగా సీజేపీ చేపట్టిన 'లెహ్రా దో తిరంగా' ఆందోళనను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. నిరసనల్లో పాల్గొనేందుకు వెళ్తున్న సీజేపీ నాయకుడు అభిజీత్ దీప్తో పాటు ఏఐఎస్పీ అధ్యక్షురాలు నేహా బోరాను ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్ చుట్టూ భారీగా పోలీసులను మోహరించి, ఇనుప కంచెలు ఏర్పాటు చేశారు. మెరుపు నిరసనలు, వరుస ర్యాలీలతో రాజధానిలో ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, ఇప్పటివరకు 150 మందికి పైగా నిరసనకారులను పోలీసులు నిర్బంధించారు.

రాష్ట్రంలో హ్యుందాయ్

పెట్టుబడులు

రూ.8,528 కోట్లతో పరిశోధన, అభివృద్ధి కేంద్రం ఏర్పాటు

- సీఎం రేవంత్‌రెడ్డితో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ
- ప్రాజెక్టుతో 4,275 మందికి ఉపాధి అవకాశాలు
- సంగారెడ్డి జిల్లాలో పరిశ్రమ ఏర్పాటుకు సంస్థ ప్రతిపాదన
- అనుమతులు వేగంగా మంజూరు చేయాలని సీఎం ఆదేశం
- తెలంగాణలో కార్ల తయారీ కేంద్రం ఏర్పాటుకూ ఆహ్వానం
- పరిశ్రమలకు అన్ని విధాలా సహకరిస్తామని ప్రభుత్వ హామీ
- ఆటోమొబైల్ రంగంలో మరిన్ని పెట్టుబడులకు అవకాశం

హైదరాబాద్, సిటీ బ్యూరో

తెలంగాణలో మరో భారీ పెట్టుబడికి అడుగులు పడుతున్నాయి. ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హ్యుందాయ్ మోటార్స్ ఇండియా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ.8,528 కోట్లతో పరిశోధన, అభివృద్ధి (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఈ మేరకు శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో

-మిగతా 2 లో





02

డీలిమిటేషన్ బిల్లుకు మళ్లీ కసరత్తు!

- ఈ నెలాఖరులో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించే యోచన
- కేంద్ర వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు
- 2029 ఎన్నికలకు ముందే కీలక బిల్లులకు ఆమోదం పొందాలని ప్రయత్నం
- నియోజకవర్గాల పునర్విభజనతోపాటు మహిళా బిల్లుపైనా దృష్టి
- రాజకీయ సమీకరణాల్లో మార్పులతో మద్దతు కూడగట్టే వ్యూహం
- డీఎంకే, ఎన్సీపీ (ఎస్పీ)తో సంప్రదింపులపై ప్రచారం
- రాజ్యాంగ సవరణ బిల్లులకు ఉభయ సభల్లో ప్రత్యేక మెజారిటీ తప్పనిసరి



02

ఇండియా కూటమి నిరసనల్లోకి విజయ్ పార్టీ!



ఖైరతాబాద్ బరిలోకి దిగుతాం..

- ఉప ఎన్నికలో పోటీపై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రకటన
- దసరా రోజున ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును వెల్లడిస్తామని వెల్లడి
- రేవంత్ పాలనను పక్కనపెట్టి రాజకీయాలకే ప్రాధాన్యమిస్తున్నారని విమర్శ
- రైతులు కరవుతో అల్లాడుతుంటే సీఎం పర్యటనల్లో బిజీగా ఉన్నారని ఆరోపణ
- నవంబర్ చివరి వరకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్
- ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్

హైదరాబాద్, చీఫ్ బ్యూరో

: ఖైరతాబాద్ అసెంబ్లీ ఉప ఎన్నికలో తమ పార్టీ తప్పకుండా పోటీ చేస్తుందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. ఎన్నికల్లో బలమైన అభ్యర్థిని బరిలోకి దింపుతామని స్పష్టం చేశారు. దసరా రోజున ఒక ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును కూడా ప్రకటిస్తామని వెల్లడించారు. రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉంటూ క్షేత్రస్థాయిలో పోరాటం చేస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనను పక్కనపెట్టి రాజకీయాలపైనే దృష్టి సారిస్తున్నారని కవిత విమర్శించారు. రాష్ట్రంలో రైతులు కరవు పరిస్థితులతో ఇబ్బందులు పడుతుంటే, సీఎం గోవా, ఢిల్లీ పర్యటనల్లో బిజీగా ఉన్నారని

-మిగతా 2 లో

పేదల డబుల్ బెడ్‌రూమ్

ఇళ్లకు దళారుల వేలం!

మన్సూరాబాద్ నాంచారమ్మనగర్‌లో లక్షల్లో వసూళ్ల ఆరోపణలు!

-సాగర్ గంగయ్య ఎవరు? ఆయన పేరు చెబితేనే ఇళ్ల కేటాయింపులా?


-రూ.1.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూళ్లంటూ బాధితుల ఆవేదన

-హౌసింగ్ అధికారుల పాత్రపై అనుమానాలు.. సమగ్ర విచారణకు డిమాండ్



హైదరాబాద్, అక్టోబర్ 16 , (వార్తసంధ్య):
ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని మన్సూరాబాద్ నాంచారమ్మనగర్‌లో నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అర్హులైన పేదలకు అందాల్సిన ఇళ్లను కొందరు మధ్యవర్తులు డబ్బుల వసూళ్లకు వేదికగా మార్చుకున్నారంటూ బాధితులు ఆరోపిస్తున్నారు. ఇల్లు ఇప్పిస్తామని నమ్మబలికి ఒక్కొక్కరి నుంచి రూ.1.50 లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేసినట్లు చెబుతున్నారు. ఈ వ్యవహారంలో జె. సాగర్ గంగయ్య పాత్ర ఏమిటి? ఇళ్ల కేటాయింపులపై ఆయనకు ఏమైనా అధికారిక అధికారం ఉందా? డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు నిజమేనా? ఈ లావాదేవీల వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా? అనే ప్రశ్నలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి.

-మిగతా 6 లో





వార్తసంధ్య
www.vaarthasandhya.com

రాష్ట్రంలో హ్యుందాయ్ పెట్టుబడులు

మొదటి తరువాయి

సమావేశమై పెట్టుబడి ప్రణాళికలను వివరించింది. జహీరాబాద్‌లో ఏర్పాటు చేయనున్న కేంద్రం స్వరూపం, పెట్టుబడి వివరాలు, ఉపాధి కల్పనకు సంబంధించిన అంశాలను సంస్థ ప్రతినిధులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రతిపాదనపై సీఎం సానుకూలంగా స్పందించారు. ప్రాజెక్టుకు అవసరమైన అనుమతులను వేగంగా మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరిశ్రమల ఏర్పాటులో జాప్యం జరగకుండా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అనుకూల వాతావరణం ఉందని, పెట్టుబడిదారులకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. పరిశోధన, అభివృద్ధి కేంద్రంతోపాటు తయారీ రంగంలోనూ పెట్టుబడులు వస్తే రాష్ట్ర పారిశ్రామిక రంగానికి మరింత ఊతం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. హ్యుందాయ్ ప్రతిపాదిత ప్రాజెక్టు కార్యరూపం దాలిస్తే జహీరాబాద్ ప్రాంతంలో పారిశ్రామిక కార్యకలాపాలు విస్తరించడంతోపాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉంది. ఆటోమొబైల్ రంగానికి అనుబంధంగా ఉన్న సంస్థలు, సేవల రంగం అభివృద్ధి చెందేందుకు కూడా ఈ పెట్టుబడి దోహదపడే అవకాశముంది.

ఖైరతాబాద్ బరిలోకి దిగుతాం..

మొదటి తరువాయి

ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, క్షేత్రస్థాయిలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. రైతులకు నవంబర్ చివరి వరకు నిరంతరాయంగా 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలని కవిత డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పనులను వెంటనే పునరుద్ధరించి పూర్తి చేయాలని కోరారు. రైతుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యమివ్వాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో పారదర్శకత కోసం ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లను వినియోగించాలని కవిత డిమాండ్ చేశారు. గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన వివరాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. అలా చేయకపోతే సమ్మిట్‌ను అడ్డుకుంటామని హెచ్చరించారు. రాబోయే నెలల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ తమ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామని ఆమె తెలిపారు.

ఇండియా కూటమి నిరసనల్లోకి విజయ్ పార్టీ!

–జాతీయ స్థాయి ఆందోళనల్లో టీవీకే పాల్గొంటుంది
–వెల్లడించిన వీసీకే నేత తోల్ తిరుమావళవన్



చెన్నై:
ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి పార్టీలు చేపడుతున్న నిరసనల్లో తమిళనాడుకు చెందిన విజయ్ పార్టీ తమిళగ వెట్రి కళగం (టీవీకే) కూడా పాల్గొననుంది. ఈ విషయాన్ని వీసీకే నేత తోల్ తిరుమావళవన్ శుక్రవారం వెల్లడించారు. త్వరలోనే జాతీయ స్థాయిలో జరిగే ఆందోళనల్లో టీవీకే భాగస్వామ్యం అవుతుందని తెలిపారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్)తో పాటు ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై టీవీకే ఇప్పటికే వ్యతిరేకత వ్యక్తం చేసింది. అయితే, జాతీయ స్థాయిలో ఇండియా కూటమి చేపట్టిన నిరసనల్లో ఇప్పటివరకు పాల్గొనలేదు. ఇటీవల తమిళనాడులో కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆందోళనల్లో మాత్రం టీవీకే పాల్గొన్నట్లు తిరుమావళవన్ వివరించారు. టీవీకే ఇప్పటికే ఇండియా కూటమిలో చేరిందని, ఎన్నికల సంఘం, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కూటమి చేపడుతున్న ఉద్యమాల్లో ఆ పార్టీ భాగస్వామ్యం అవుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి నిరసనల తర్వాత త్వరలో జాతీయ స్థాయి ఆందోళనల్లోనూ పాల్గొంటుందని చెప్పారు.
తమిళనాడులో విజయ్ నేతృత్వంలోని టీవీకే కూటమిలో కాంగ్రెస్ కీలక భాగస్వామిగా ఉంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్‌తో కలిసి ఇండియా కూటమి చేపడుతున్న నిరసనల్లో టీవీకే పాల్గొననున్నట్లు తిరుమావళవన్ ప్రకటన రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. అయితే, జాతీయ స్థాయి ఆందోళనల్లో టీవీకే పాల్గొనే తేదీ, కార్యక్రమాల వివరాలు ఇంకా వెల్లడికావాల్సి ఉంది.

రాహుల్ హెచ్చరికలకు భయపడం

మొదటి తరువాయి

అన్నారు. బంగ్లాదేశ్, శ్రీలంకలో చోటుచేసుకున్న పరిణామాల తరహాలో భారత్‌లోనూ ప్రభుత్వాన్ని మార్చవచ్చని ప్రతిపక్షాలు భావిస్తున్నాయని విమర్శించారు. అయితే వారి ఆశలు నెరవేరబోవని స్పష్టం చేశారు. ప్రపంచంలోని పలు దేశాలు ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంటున్నప్పటికీ, ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరును చూసి ఓర్వలేకే ప్రతిపక్షాలు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నాయని విమర్శించారు. రాహుల్‌గాంధీ చేసే విమర్శలకు తమ ప్రభుత్వం భయపడబోదని, ఎన్డీయే సర్కారు స్థిరంగా ఉందని, పూర్తికాలం అధికారంలో కొనసాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన!

మొదటి తరువాయి

రంగారెడ్డి, మేడ్చల్, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది. ఆయా ప్రాంతాల ప్రజలు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లోనూ పలుచోట్ల చిరుజల్లుల నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని వెల్లడించారు. నేటి నుంచే వర్షాలు ప్రారంభమయ్యే అవకాశం ఉందన్న అంచనాలతో ప్రజల్లో ఆశలు నెలకొన్నాయి. గత కొన్ని రోజులుగా తీవ్రమైన ఎండలు, వడగాడ్పులు, ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న వారికి వర్షాలు ఉపశమనం కలిగించే అవకాశముంది. వర్షాల ప్రభావంతో ఉష్ణోగ్రతలు తగ్గి వాతావరణం చల్లబడవచ్చని అంచనా వేస్తున్నారు.

టెస్లా ఎగిరే కారు!

టెక్సాస్
కార్ల తయారీలో సరికొత్త మార్పులకు టెస్లా శ్రీకారం చుడుతున్నది. సూపర్‌కార్లకు పోటీ ఇచ్చే పనితీరుతోపాటు రాకెట్ సాంకేతికతను పోలిన అధునాతన ఫీచర్లను అందిస్తామని కంపెనీ హామీ ఇస్తున్నది. టెక్సాస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో రెండోతరం రోడ్‌స్టర్‌ను ప్రదర్శించారు.గాలిలో బారెల్ రోల్(చుట్టూ తిరిగే విన్యాసం) చేయడం, ఒక భారీ సెమీ ట్రక్కును దూకి దాటడం వంటి అద్భుతమైన విన్యాసాలను చూపించారు. ఈ కారు గంటకు 100 కి.మీ. వేగాన్ని కేవలం 0.81 సెకన్లలో అందుకోగలదని టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ పేర్కొన్నారు. కొత్త రోడ్‌స్టర్ 2028లో విడుదల కానున్నది.

ఢిల్లీలో మళ్లీ టెన్షన్


–'లెట్రో దో తిరంగా' ఆందోళనను అడ్డుకున్న పోలీసులు
–సీజేపీ నేత అభిజీత్ దీప్, ఏఐఎస్పీ చీఫ్ నేహా బోరా నిర్బంధం
–150 మందికిపైగా ఆందోళనకారుల అదుపులోకి
–సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా నిరసనలు
–నేతల అరెస్టులకు నిరసనగా కదం తొక్కిన సంఘాలు
–కన్నాట్ ప్లేస్ సెంట్రల్ పార్క్ చుట్టూ భారీ బందోబస్తు
–టియర్ గ్యాస్, వజ్ర వాహనాలతో పోలీసుల అప్రమత్తత
–'నేను ఏ చట్టాన్ని ఉల్లంఘించాను?' అని దీప్ ప్రశ్న



న్యూఢిల్లీ
దేశ రాజధానిలో తిరంగా నిరసనలతో ఉద్రిక్తత నెలకొంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా, తమ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రంకా అరెస్టులకు నిరసనగా కాంగ్రెస్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన 'లెట్రో దో తిరంగా' ఆందోళనను ఢిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. నిరసనల్లో పాల్గొనేందుకు బయలుదేరిన సీజేపీ నాయకుడు అభిజీత్ దీప్, ఏఐఎస్పీ అధ్యక్షురాలు నేహా బోరాను శుక్రవారం ముందస్తుగా నిర్బంధించారు. మరోవైపు కన్నాట్ ప్లేస్, మండి హౌస్ ప్రాంతాల్లో ఆందోళనలకు దిగిన వారిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటివరకు 150 మందికిపైగా నిరసనకారులను నిర్బంధించినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. కరోల్‌బాగ్‌లోని తాను బస చేసిన ప్రాంతం నుంచి కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్‌కు వెళ్లేందుకు సిద్ధమైన అభిజీత్ దీప్‌ను పోలీసులు అడ్డుకున్నారు. అంతకుముందు జండేవాలన్‌లోని ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు నోటీసు అందజేశారు. పౌరులు, వ్యాపారులు, ప్రయాణికులు, రోగుల హక్కులకు భంగం కలిగించే చర్యలకు పాల్పడవద్దని అందులో హెచ్చరించినట్లు సమాచారం. దీప్‌ను అదుపులోకి తీసుకునే సమయంలో అక్కడ గుమిగూడిన ప్రజలు, కెమెరా సిబ్బంది, పోలీసుల మధ్య తోపులాట చోటుచేసుకుంది. పోలీసు వాహనాన్ని నిరసనకారులు చుట్టుముట్టడంతో కొంతసేపు ఉద్రిక్తత నెలకొంది. అనంతరం ఆయనను జాఫర్‌పూర్ కలాన్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. మరోవైపు మండి హౌస్‌కు వెళ్తున్న ఏఐఎస్పీ అధ్యక్షురాలు నేహా బోరాను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కన్నాట్ ప్లేస్‌కు చేరుకున్న నిరసనకారులను అక్కడి నుంచి తరలించేందుకు చర్యలు చేపట్టారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలను అడ్డుకోవడంతోపాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడటమే తమ లక్ష్యమని ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. పరిస్థితి అదుపులోనే ఉందని పేర్కొన్నారు. నిరసనల నేపథ్యంలో కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్ చుట్టూ పోలీసులు భారీ భద్రత ఏర్పాటు చేశారు. ఇనుప కంచెలు ఏర్పాటు చేసి, వాటి వెంట సిబ్బందిని మోహరించారు. పార్కు వెలుపల టియర్ గ్యాస్ వాహనం, వజ్ర వాహనాన్ని సిద్ధంగా ఉంచగా, లోపల ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలను నియమించారు. కన్నాట్ ప్లేస్ లోపలి, బయటి వలయాల్లో ట్రాఫిక్ నియంత్రణకు అదనపు సిబ్బందిని మోహరించారు. భారీ బందోబస్తు మధ్య సీజేపీ, విద్యార్థి సంఘాల కార్యకర్తలు సహా పలువురు నిరసనకారులు కన్నాట్ ప్లేస్, మండి హౌస్ ప్రాంతాల్లో ఫ్లాష్ నిరసనలు చేపట్టారు. ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు వేరుగా తిరంగా నిరసనలు నిర్వహించగా, సీపీఎం ఎంపీలు, యువజన సంఘాల ప్రతినిధులతో కలిసి జాన్ బ్రిటాస్ కూడా కన్నాట్ ప్లేస్‌కు చేరుకుని త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించారు. ఇదిలా ఉండగా, తనను ముందస్తుగా నిర్బంధించడంపై అభిజీత్ దీప్ అభ్యంతరం వ్యక్తం చేశారు. "నేను న్యూఢిల్లీకి వెళ్లలేకపోవచ్చు.. మరెక్కడికైనా వెళ్లొచ్చు కదా? నేను ఏ చట్టాన్ని ఉల్లంఘించాను?" అని ప్రశ్నించారు. సోషల్ మీడియాలో ప్రజలను రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతున్నారంటూ పోలీసులు నోటీసులో పేర్కొన్నారని ఆయన తెలిపారు. ఆ ఆరోపణలు హాస్యాస్పదమని పేర్కొంటూ, హింసను ప్రేరేపించేలా ఉన్న ఒక్క వీడియోనైనా చూపించాలని పోలీసులను సవాల్ చేశారు. తిరంగా నిరసనల నేపథ్యంలో ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేయగా, వివిధ సంఘాల ఆందోళనలతో రాజధానిలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

డీలిమిటేషన్ బిల్లుకు మళ్లీ కసరత్తు!


–ఈ నెలాఖరులో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించే యోచన
–కేంద్ర వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు
–2029 ఎన్నికలకు ముందే కీలక బిల్లులకు ఆమోదం పొందాలని ప్రయత్నం
–నియోజకవర్గాల పునర్విభజనతోపాటు మహిళా బిల్లులపైనా దృష్టి
–రాజకీయ సమీకరణాల్లో మార్పులతో మద్దతు కూడగట్టే వ్యూహం
–డీఎంకే, ఎన్సీపీ (ఎస్పీ)తో సంప్రదింపులపై ప్రచారం
–రాజ్యాంగ సవరణ బిల్లులకు ఉభయ సభల్లో ప్రత్యేక మెజారిటీ తప్పనిసరి
–లోక్‌సభ, రాజ్యసభల్లో సంఖ్యాబలం సవాలుగా మారే అవకాశం



హైదరాబాద్,
నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లును మరోసారి పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి ఆమోదింపజేసుకునేందుకు కేంద్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. ఈ నెలాఖరులో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, డీలిమిటేషన్‌తోపాటు మహిళా రిజర్వేషన్ బిల్లుకు కూడా ఆమోదం పొందాలని ఎన్డీయే ప్రభుత్వం యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ వార్తలు వస్తున్నాయి. 2029 లోక్‌సభ ఎన్నికలకు ముందే కీలక బిల్లులపై ముందడుగు వేయాలని కేంద్రం భావిస్తున్నట్లు సమాచారం. అయితే ప్రత్యేక సమావేశాల నిర్వహణపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. గత ఏప్రిల్‌లో లోక్‌సభలో డీలిమిటేషన్ బిల్లు వీగిపోయిన నేపథ్యంలో, తాజా రాజకీయ పరిణామాలను తమకు అనుకూలంగా మలుచుకోవాలని ఎన్డీయే ప్రయత్నిస్తున్నట్లు కథనాలు పేర్కొంటున్నాయి. పశ్చిమ బెంగాల్, తమిళనాడు సహా పలు రాష్ట్రాల్లో మారిన రాజకీయ పరిస్థితులు, ప్రతిపక్ష పార్టీల మధ్య విభేదాలు బిల్లుకు మద్దతు కూడగట్టేందుకు ఉపయోగపడతాయని కేంద్రం ఆశిస్తున్నట్లు సమాచారం. గతంలో బిల్లును వ్యతిరేకించిన పార్టీల వైఖరిలో మార్పు వస్తుందా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.
మద్దతు కూడగట్టే ప్రయత్నాలు
డీలిమిటేషన్ బిల్లును గతంలో వ్యతిరేకించిన తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే పార్టీల ఎంపీల మద్దతు కీలకంగా మారనుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవలి పరిణామాల నేపథ్యంలో డీఎంకేతో సంప్రదింపులకు కేంద్రం ప్రయత్నిస్తున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించినట్లు కథనాలు పేర్కొన్నాయి. రాజ్యసభలో ఎనిమిది మంది సభ్యుల బలం ఉన్న ఎన్సీపీ (ఎస్పీ)తోనూ చర్చలు జరుగుతున్నట్లు ప్రచారం సాగుతోంది. అయితే ఈ సంప్రదింపులపై అధికారికంగా స్పష్టత రావాల్సి ఉంది. గత ఏప్రిల్‌లో బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టినప్పుడు టీఎంసీ, డీఎంకే సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేసినట్లు కథనాలు గుర్తుచేస్తున్నాయి. అప్పటితో పోలిస్తే ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో మార్పులు రావడంతో, బిల్లుకు అవసరమైన మద్దతును సమీకరించగలమనే ధీమాతో ఎన్డీయే ఉన్నట్లు సమాచారం.
ప్రత్యేక మెజారిటీ తప్పనిసరి
డీలిమిటేషన్ ప్రక్రియకు రాజ్యాంగ సవరణలు అవసరమైతే, సంబంధిత బిల్లుల ఆమోదానికి పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రత్యేక మెజారిటీ తప్పనిసరి. సభలో మొత్తం సభ్యులలో సగానికి పైగా హాజరై ఉండటంతోపాటు, హాజరై ఓటు వేసిన వారిలో కనీసం మూడింట రెండొంతుల మంది బిల్లుకు మద్దతు తెలపాలి. ఈ నిబంధనల నేపథ్యంలో లోక్‌సభ, రాజ్యసభల్లో అవసరమైన సంఖ్యాబలాన్ని సాధించడం కేంద్రానికి కీలక సవాలుగా మారనుంది. కథనాల ప్రకారం, లోక్‌సభలో ఎన్డీయేకు మద్దతు ఇస్తున్న సభ్యుల సంఖ్య 319గా, రాజ్యసభలో 151గా ఉంది. అయితే ఈ సంఖ్యలతోనే బిల్లులు ఆమోదం పొందుతాయని చెప్పలేం. సభకు హాజరయ్యే సభ్యుల సంఖ్య, ఓటింగ్ సమయంలో పార్టీల వైఖరి వంటి అంశాలు కీలకంగా మారతాయి. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, 'ఒక దేశం--ఒక ఎన్నిక' ప్రతిపాదనలపై కేంద్రం తదుపరి అడుగులు ఎలా ఉండబోతున్నాయన్న దానిపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది.

ప్రభుత్వాన్ని కూల్చేందుకే ఆందోళనలు.

లక్నో



దేశంలో ప్రభుత్వాన్ని అస్థిరపరిచి, బంగ్లాదేశ్ తరహా పరిణామాలకు దారితీయాలనే లక్ష్యంతో ఇండియా కూటమి ప్రతిపక్షాలు ఆందోళనలు చేస్తున్నాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆరోపించారు. ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలను దెబ్బతీసే ప్రయత్నాలను సహించలేమని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రతిపక్షాల తీరుపై విమర్శలు గుప్పించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను రద్దు చేయాలని, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) రాజీనామా చేయాలని ఇండియా కూటమి పార్టీలు చేస్తున్న ఆందోళనల నేపథ్యంలో రాజ్‌నాథ్‌సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్‌లో చోటుచేసుకున్న పరిణామాలను ఉదాహరణగా తీసుకుని భారత్‌లోనూ ప్రభుత్వాన్ని మార్చాలని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. ప్రభుత్వాన్ని కూల్చేస్తామంటూ బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నాయని విమర్శించారు. దేశ యువతను రాజకీయ ప్రయోజనాల కోసం పావులుగా వాడుకుంటున్నారని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచడం, రాజ్యాంగ సంస్థలపై ప్రజల్లో విశ్వాసాన్ని దెబ్బతీయడం, దేశ అభివృద్ధికి ఆటంకం కలిగించడం ప్రజాస్వామ్య హక్కుల పరిధిలోకి రావని పేర్కొన్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ, ఆయనకు మద్దతిస్తున్నవారు గుర్తించాలని వ్యాఖ్యానించారు. శాంతిభద్రతలను కాపాడేందుకు చట్టాన్ని గౌరవించడం అవసరమని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలను బలిచేయకూడదని రక్షణ మంత్రి అన్నారు. ఈ అంశంలో సుప్రీంకోర్టు ప్రస్తావించిన విషయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ గత పాలనను ప్రస్తావిస్తూ రాజ్‌నాథ్‌సింగ్ విమర్శలు చేశారు. 1975లో ఇందిరాగాంధీ విధించిన అత్యవసర పరిస్థితి దేశ చరిత్రలో క్షమించరాని తప్పిదమని పేర్కొన్నారు. 1984లో జరిగిన అల్లర్లకు కాంగ్రెస్ కారణమని ఆరోపించారు. 1990లో తన ప్రభుత్వాన్ని కాపాడుకునే క్రమంలో రామభక్తులు, కరసేవకులపై కాల్పులు జరిగాయని ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యలతో ప్రతిపక్షాలు, కేంద్ర ప్రభుత్వానికి మధ్య రాజకీయ విమర్శలు మరోసారి తెరపైకి వచ్చాయి.

సిరీస్ దక్కేదెవరికో?

–2--2తో సమంగా నిలిచిన ఇరు జట్లు
–నేడు బెంగళూరులో నిర్ణయాత్మక ఐదో టీ20
–చివరి పోరులో గెలిచిన జట్టుకే సిరీస్
–ఫామ్‌లో షాయ్ హోప్, రూథర్‌ఫోర్డ్
–భారత జట్టును వేధిస్తున్న బౌలింగ్ వైఫల్యం
–నిలకడైన బ్యాటింగ్‌పై టీమిండియా ఆశలు
–ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజు శాంసన్‌పైనే భారం
–విజయమే లక్ష్యంగా బరిలోకి విండీస్



బెంగళూరు: భారత్, వెస్టిండీస్ జట్ల మధ్య టీ20 సిరీస్ పోరు తుది అంకానికి చేరింది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇరు జట్లు 2--2తో సమంగా ఉండటంతో శనివారం జరిగే చివరి మ్యాచ్ కీలకంగా మారింది. ఈ పోరులో గెలిచిన జట్టుకే సిరీస్ దక్కనుంది. గత మ్యాచ్‌లో అద్భుత విజయం సాధించిన వెస్టిండీస్ ఆత్మవిశ్వాసంతో బరిలోకి దిగుతుండగా, బౌలింగ్ వైఫల్యాలను అధిగమించి సిరీస్‌ను సొంతం చేసుకోవాలని టీమిండియా పట్టుదలగా ఉంది.
భారత బ్యాటింగ్‌లోనూ నిలకడ లోపించడం ఆందోళన కలిగిస్తోంది. ఒక మ్యాచ్‌లో రాణించిన ఆటగాళ్లు మరో మ్యాచ్‌లో అదే స్థాయి ప్రదర్శన ఇవ్వలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో ఓపెనర్లు అభిషేక్ శర్మ, సంజు శాంసన్ శుభారంభం అందించడం కీలకం కానుంది. వీరిలో ఎవరో ఒకరు క్రీజులో నిలదొక్కుకున్నా జట్టు భారీ స్కోరు సాధించే అవకాశాలు మెరుగుపడతాయి. ఇషాన్ కిషన్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ కూడా బ్యాట్‌తో రాణించాల్సిన అవసరం ఉంది. తిలక్ వర్మ, నితీశ్ కుమార్ రెడ్డిలపై కూడా జట్టు ఆశలు పెట్టుకుంది.
భారత్‌కు ప్రధాన సమస్యగా బౌలింగ్ మారింది. గత నాలుగు మ్యాచ్‌ల్లో బౌలర్లు భారీగా పరుగులు సమర్పించుకోవడంతో ప్రత్యర్థి బ్యాటర్లు ఆధిపత్యం ప్రదర్శించారు. కీలకమైన చివరి పోరులో పరుగులను కట్టడి చేయడంతోపాటు వికెట్లు తీయడంపై భారత బౌలర్లు దృష్టి పెట్టాల్సి ఉంది. ఫీల్డింగ్‌లోనూ మెరుగైన ప్రదర్శన అవసరం. మరోవైపు, గత మ్యాచ్‌లో విజయంతో జోరుమీదున్న వెస్టిండీస్ సిరీస్‌ను చేజిక్కించుకోవాలని చూస్తోంది. కెప్టెన్ షాయ్ హోప్, రూథర్‌ఫోర్డ్ ఫామ్ జట్టుకు సానుకూలాంశంగా మారింది. వీరు మరోసారి రాణిస్తే భారత్‌కు సవాల్ తప్పదు. దీంతో ఇరు జట్ల మధ్య చివరి టీ20 ఉత్కంఠభరితంగా సాగనుంది.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

ఎస్సార్ అకాడమీ ఆఫ్ హాయ్యర్
ఎడ్యుకేషన్ కు డీమ్డ్ యూనివర్సిటీ హోదా





హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) అక్టోబర్ 16.

హైదరాబాదులోని ఎస్ ఆర్ అకాడమీ ఆఫ్ హాయ్యర్ ఎడ్యుకేషన్ భారత ప్రభుత్వ విద్య మంత్రిత్వ శాఖ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ చట్టం 1956 లోని సెక్షన్ 3 ప్రకారం మంజూరు చేసిందని ఎస్సార్ ఎడ్యుకేషన్ అకాడమీ చైర్మన్, ఛాన్సలర్ ఏ వరదా రెడ్డి సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2047 సాధనలో వ్యూహాత్మక పాత్ర పోషించే సంస్థగా రూపుదికుంటుందని సంప్రదాయ ఉన్నత విద్యకు మించి హైదరాబాదులోని అత్యాధునిక సాంకేతిక జీవశాస్త్రాల వ్యవస్థకు కీలకమైన విద్య ఆవిష్కరణ కేంద్రంగా ఎదగాలని లక్ష్యం పెట్టుకుందని ఆయన చెప్పారు అత్యాధునిక ఇంజనీరింగ్ డిజిటల్ ఆరోగ్య సంరక్షణ మానవీయ సృజనాత్మక విద్యలు కలిసి వచ్చేలా అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బౌ శాఖ ప్రయోగ ఆవిష్కరణ వేదికను నిర్మించడం తద్వారా మానవాళి ఎదుర్కొంటున్న అత్యున్నత సంక్లిష్టమైన సవాల్ను పరిష్కారాలను అభివృద్ధి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు విభాగాల మధ్య అనుసంధానం లేని సంప్రదాయ విద్యతో భారత దేశ తదుపరి సాంకేతిక ప్రగతి సాధించడం సాధ్యం కాదు హైదరాబాదు హైదరాబాదులో ఇప్పటి ఇప్పటికే ఉన్న మౌలిక వస్తురు పరిశ్రమలు ఆవిష్కరణ వ్యవస్థతో నేరుగా అనుసంధానమై ఆచరణాత్మక ఆవిష్కరణకు పరిశ్రమలు ఆవిష్కరణ వ్యవస్థ నేరుగా అనుసంధానమై ఆచరణాత్మక ఆవిష్కరణకు చూదా చోదక శక్తిగా ఈ విశ్వవిద్యాలయం పనిచేస్తుందని ఆయన తెలిపారు టీ హబ్ లోని పారిశ్రామిక ఆవిష్కరణ చైతన్యం ఆదిభట్లలోని ఏరోస్పేస్ పరిశ్రమలు వ్యాలీలోని జీవవైద్య రంగా బలాలను అనుసంధానించే వేదిక నిలబడుతుందని ఆయన చెప్పారు వాస్తవిక ప్రపంచం సవాలను దృష్టిలో ఉంచుకొని విద్య కార్యక్రమాలు కృత్రిమ మేధా అభివృద్ధి చెందుతున్న డిజిటల్ సాంకేతిక బహు శాఖ విద్యార్థిదార్షికతకు పునాదిగా నిలుస్తుందని విద్యను జాతీయ ప్రాధాన్యత సమాజ అవసరాలతో అనుసంధానం చేస్తాయని ఆయన తెలిపారు అత్యాధునిక సాంకేతిక స్వలాభాల స్వలంబన సాంకేతి సేవలు కేంద్రం నుంచి ప్రపంచ స్థాయిలో మేదో సంపత్ని సృష్టించే దిశగా తీర్చిదిద్దరం జరుగుతుందని కండక్టర్ డిజైన్ క్వాంటం కంప్యూటర్ కి కంప్యూటింగ్ కృత్రిమ మేధా డిజిటల్ ప్రిన్స్ అధునాతన రోబోటిక్స్ వంటి వ్యూహాత్మక రంగాలకు పాఠ్య ప్రణాళికలో ప్రాధాన్యం ఉంటుందని ఆయన తెలిపారు ప్రొఫెసర్ మహేష్ మాట్లాడుతూ విద్యార్థులకు కావలసిన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని కొత్త కోర్సులు ప్రారంభించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియం చేసుకోవాలని చెప్పారు డీమ్డ్ టు బి యూనివర్సిటీగా హోదా మంజూరు చేసినందుకు ఆనందంగా ఉన్నదని చెప్పారు మేడ్చల్ జిల్లా కీసర మండలం రాంపల్లి దాయాలలో ఈ యూనివర్సిటీ ఉందని ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో ఐటి సర్వీస్ డైరెక్టర్ కె కిరణ్ తదితరులు పాల్గొన్నారు .

తెలంగాణకు ఏటా రూ.30 వేల కోట్ల పెట్టుబడులు సమీకరిస్తా!



హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య) అక్టోబర్ 16.

శుక్రవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఈ పదవీకాలంలో ఈ నమూనాలు తెలంగాణ రాష్ట్రానికి ఏటా కనీసం రూ. 30,000 కోట్ల పెట్టుబడులను సమకూరుస్తాయని నేను దృఢంగా విశ్వసిస్తున్నాను. ఇందులో కేవలం పెట్టుబడులు మాత్రమే కాకుండా, రాష్ట్రానికి రూ. 5 లక్షల కోట్ల సంపద విలువ కూడా సమకూరుతుందని తెలిపారు. ఈ నమూనా ద్వారా సమీకరించిన నిధులు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై భారం మోపవు; పైగా, అవి తెలంగాణ రాష్ట్రానికి ఆరు హామీలు, సంక్షేమ పథకాలను నెరవేర్చడానికి, మరింత ఉపాధి కల్పనకు, ఆదాయానికి, సంపద సృష్టికి దోహదపడతాయి. ముఖ్యంగా, కోటి మంది మహిళలకు నెలకు రూ. 2500 చొప్పున చెల్లించడానికి ఏటా రూ. 30,000 కోట్లు ఖర్చవుతుందని ఆయన చెప్పారు ఈ పథకాన్ని అమలు చేయడానికి గత రెండేళ్లలో ఈ నిధులను సమీకరించవచ్చు, ఇది రాష్ట్ర మనోధైర్యాన్ని పెంచి, తిరిగి అధికారంలోకి రావడానికి ప్రోత్సాహాన్ని ఇచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు 2029 సార్వత్రిక ఎన్నికలలో సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుండి పోటీ చేసి, రాహుల్ గాంధీ నాయకత్వంలోని మంత్రివర్గంలో పనిచేయాలన్నది నా ఆకాంక్ష. అని చెప్పారు రాహుల్ గాంధీ పార్టీ వారి అవిశ్రాంత కృషి, ప్రయత్నాలు సామాన్య ప్రజల హక్కులను పరిరక్షించి, 2029 సార్వత్రిక ఎన్నికలలో మన విజయాన్ని ఖాయం చేస్తాయనడంలో నాకు ఎలాంటి సందేహం లేదని.ఆయన చెప్పారు

రైతులకు అదనపు విద్యుత్ ఇవ్వాలి..

-లో వోల్టేజీ సమస్యకు చెక్ పెట్టాలి!
- చీకటిమామిడి విద్యుత్ సమస్యలపై ఏడీఈ వెంకటేష్‌కు గ్రామపంచాయతీ పాలకవర్గం వినతి

ముునుగోడు: అక్టోబర్-16 (వార్త సంధ్య)

గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించి రైతులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలని కోరుతూ చీకటిమామిడి గ్రామపంచాయతీ పాలకవర్గం విద్యుత్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేసింది. విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకునేందుకు చీకటిమామిడి గ్రామానికి విచ్చేసిన విద్యుత్ శాఖ ఏడీఈ వెంకటేష్‌కు స్థానిక సర్పంచ్ జీడిమడ్ల సైదులు మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.వ్యవసాయానికి రాత్రిపూట అదనంగా ఐదు గంటల విద్యుత్ సరఫరా చేయాలి గ్రామంలోని రైతులు వ్యవసాయ పనుల కోసం విద్యుత్‌పై ఆధారపడుతున్న నేపథ్యంలో, ప్రస్తుతం ఉదయం వేళల్లో అందిస్తున్న విద్యుత్ సరఫరాతో పాటు రాత్రిపూట అదనంగా ఐదు గంటల పాటు విద్యుత్ అందించాలని పాలకవర్గం కోరింది. వ్యవసాయ అవసరాలకు సరిపడా విద్యుత్ అందుబాటులో లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలకు సకాలంలో నీరు



అందించేందుకు అదనపు విద్యుత్ సరఫరా ఎంతో అవసరమని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రాత్రిపూట అదనపు విద్యుత్ సరఫరా కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లో వోల్టేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి చీకటిమామిడి గ్రామంలో నెలకొన్న లో వోల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు అదనంగా రెండు ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేయాలని గ్రామపంచాయతీ పాలకవర్గం వినతిపత్రంలో కోరింది. లో వోల్టేజీ కారణంగా గ్రామ ప్రజలు, రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు లేకుండా ఉండేందుకు అదనపు ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం అవసరమని అధికారులకు వివరించారు. గ్రామంలో విద్యుత్ సమస్యలను సమగ్రంగా పరిశీలించి, రైతులకు మరియు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యం గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి గ్రామపంచాయతీ పాలకవర్గం చొరవ తీసుకోవడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. వ్యవసాయానికి అదనపు విద్యుత్ సరఫరా, లో వోల్టేజీ సమస్య నివారణకు రెండు ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరు వంటి ప్రధాన సమస్యలను పరిష్కరించే దిశగా విద్యుత్ శాఖ అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో చీకటిమామిడి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్ పోలగోనిఅంజయ్య,, వార్డు సభ్యులు బోయపల్లి కృష్ణయ్య, పాంపాటి విజయ్ కుమార్, ఎంపల్ల సైదులు, మరియు గ్రామ రైతులు కొండోజు రవికుమార్, జీడిమడ్ల రాములు, బోయపల్లి రాములు, మందుల బీరయ్య, ఏరుకొండ శ్రీరాములు, పాలకూరి రామస్వామి, ఏరుకొండ యాదయ్య,ఏరుకొండ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సమీ గౌడ్‌ను శాలువాతో సన్మానించిన అజ్మీరా వీరన్న



సింగరేణి ప్రతినిధి, అక్టోబర్ 16 (వార్త సంధ్య):

కేసముద్రం మండలానికి చెందిన సమీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సమీ గౌడ్‌ను కారేపల్లి మండల నాయకులు అజ్మీరా వీరన్న శుక్రవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా సమీ గౌడ్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అజ్మీరా వీరన్న మాట్లాడుతూ, సమీ గౌడ్ చిన్నతనం నుంచే అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు భూక్య రాంకిషోర్ పాల్గొన్నారు.

బీఎస్పీతోనే బహుజనులకు భవిష్యత్తు

-రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాంకృష్ణ



వార్త సంధ్య కూకట్‌పల్లి :

బీఎస్పీతోనే బహుజనుల జీవితాలకు భద్రత, భవిష్యత్తు లభిస్తాయని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరాంకృష్ణ అన్నారు. వికారాబాద్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అధ్యక్షతన శుక్రవారం పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో బీఎస్పీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీరాంకృష్ణ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ పార్టీ సిద్ధాంతాలను చేర్చేందుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. పూలే, అంబేద్కర్, కాన్షీరామ్‌ల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారానే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుత పాలకుల విధానాలతో విసిగిపోయిన ప్రజలు ప్రత్యామ్నాయం వైపు చూస్తున్నారని తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఎస్పీ పోటీ చేస్తుందని, పార్టీ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. అలాగే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో పార్టీ విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయి నుంచి పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ 4వ జోన్ ఇన్‌చార్జ్ అంతటి నాగన్న, చేవెళ్ల పార్లమెంట్ ఇన్‌చార్జ్ సయ్యద్ అమీర్, జిల్లా ఉపాధ్యక్షులు చెట్టుకింద ఇసువప్ప, ప్రధాన కార్యదర్శి చెన్నప్ప, కార్యదర్శి కృష్ణంరాజు, మహిళా విభాగం కన్వీనర్ సౌమ్య, వికారాబాద్, కొడంగల్ నియోజకవర్గాల ఇన్‌చార్జీలు ఫిరంగి జనార్దన్, ఊషన్‌కోళ్ల రమేష్ బాబు, నాయకులు శ్రీనివాస్, వెంకటేశం, కేశవులు, ఆడికె మల్లేష్, టిప్పర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలి

-ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



వార్త సంధ్య కూకట్‌పల్లి :

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశించారు. శుక్రవారం కేపీహెచ్‌బీ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఆయన డివిజన్ పరిధిలోని వసంతనగర్, ఎన్ఆర్ఎస్ఏ కాలనీ, 9వ ఫేజ్ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఎన్ఆర్ఎస్ఏ కాలనీలో దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలపై కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు. స్పందించిన ఎమ్మెల్యే, వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. అనంతరం వసంతనగర్‌లోని షటిల్ కోర్టును పరిశీలించి, దెబ్బతిన్న ప్రాంతాలకు అవసరమైన మరమ్మతులు పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు స్పష్టం చేశారు. అలాగే, 9వ ఫేజ్‌లో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పార్కు నిర్మాణ పనులపై ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. మిగిలివున్న పనులను వేగవంతం చేసి, త్వరలోనే పార్కును ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని ఆయన హెచ్చరించారు. ఈ పర్యటనలో జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు, డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, స్థానిక నాయకులు, కాలనీ ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

వారసత్వ భూమిపై అక్రమ పట్టా మార్పిడి జరిగిందని ఆరోపణ

-భూభారతి రికార్డుల్లో పట్టా రద్దు చేయాలి.
-తహశీల్దార్‌కు నామోజు సువర్ణ ఫిర్యాదు



ముునుగోడు, అక్టోబర్ 16 (వార్త సంధ్య):

తమకు వారసత్వంగా రావాల్సిన భూమిపై అక్రమంగా పట్టా మార్పిడి జరిగిందని ఆరోపిస్తూ కొంపెల్లి గ్రామానికి చెందిన నామోజు సువర్ణ (65) శుక్రవారం మునుగోడు తహశీల్దార్ నరేష్‌కు ఫిర్యాదు చేశారు. వివాదాస్పద భూమిపై సమగ్ర విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా పట్టా మార్పిడి జరిగి ఉంటే దానిని రద్దు చేసి భూభారతి రికార్డులను సరిచేయాలని ఆమె కోరారు.తన భర్త నామోజు యాదయ్యకు చెందిన 12 గుంటల భూమిని 2018 సెప్టెంబర్‌లో తన భర్తను ప్రలోభాలకు గురిచేసి మరో వ్యక్తి తన పేరిట పట్టా మార్పిడి చేయించుకున్నారని సువర్ణ ఆరోపించారు. ఈ విషయంపై అప్పట్లోనే గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించామని, సంబంధిత భూమిలో ఇప్పటికే ఇళ్లు, ఆర్‌అండ్‌బీ రహదారులు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.అదేవిధంగా, తమ పాలివారైన నామోజు సత్తయ్యకు సుమారు 100 సంవత్సరాలుగా వారసత్వంగా వస్తున్న భూమికి సంబంధించి కూడా అక్రమ హద్దులు చూపిస్తూ 2025 నవంబర్‌లో సేల్‌డీడ్ ద్వారా పట్టా మార్పిడి చేయించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, అడ్డుకున్న తమ కుటుంబ సభ్యులపై దాడికి పాల్పడ్డారని, ప్రస్తుతం అక్కడ ప్రహరీ గోడ నిర్మాణంతో పాటు ఇంటి నిర్మాణ పనులు చేపడుతున్నారని ఆరోపించారు.ఈ నేపథ్యంలో సంబంధిత భూమి పత్రాలు, రిజిస్ట్రేషన్ వివరాలు, రెవెన్యూ రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలని సువర్ణ అధికారులను కోరారు. విచారణలో అక్రమాలు నిర్ధారణ అయితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని, భూభారతి రికార్డుల్లో మార్పులు చేయాలని విజ్ఞప్తి చేశారు

భరత్ నగర్ కాలనీలో ఘనంగా దేవి నవరాత్రుల వేడుకలు..

-పాల్గొన్న జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమకుమార్



వార్త సంధ్య కూకట్‌పల్లి

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ కాలనీలో దేవి నవరాత్రుల ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా కాలనీలోని పలు దుర్గ మాత మండపాలను జనసేన పార్టీ తెలంగాణ జాయినింగ్ కమిటీ కన్వీనర్ శ్రీ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ సందర్శించారు. మండప నిర్వాహకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయన, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు, నిర్వాహకులు శ్రీ ప్రేమకుమార్‌ను శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, అందరూ సుఖశాంతులతో, ఐక్యతతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వర్రే నాగరాజు, శ్రీనివాస గోవిందా, దాసరి వెంకట్ తదితరులతో పాటు భారీ సంఖ్యలో కార్యకర్తలు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ బండి రమేష్



వార్త సంధ్య కూకట్‌పల్లి :

నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ బండి రమేష్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

భరత్ నగర్ కాలనీలో నాగిరెడ్డి, మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డులో తూము మనోజ్, బాలాజీ నగర్‌లో కృష్ణ రాజ్‌పుత్ ల ఆహ్వానం మేరకు ఆయా ప్రాంతాల్లో ఏర్పాట్లు చేసిన నవరాత్రి ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బండి రమేష్ మాట్లాడుతూ... దుర్గామాత దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాలు ఆధ్యాత్మికతకు, సమాజంలో ఐకమత్యానికి ప్రతీకలని పేర్కొన్నారు.

ఈ పూజా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి

-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)అక్టోబర్ 16

తెలంగాణలో అర్హులైన కేబుల్ ఛానల్ జర్నలిస్టులకు అక్రెడిటేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కేబుల్ ఛానల్ జర్నలిస్టులు, యాజమాన్యం ప్రతినిధులతో కలిసి సమాచార భవన్ లో ఐఅండ్ పీఆర్ కమిషనర్ ముకుంద రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, కేబుల్ ఛానల్ జర్నలిస్టులు స్థానిక ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని, అటువంటి అర్హత కలిగిన జర్నలిస్టులకు నిబంధనల ప్రకారం అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం అన్యాయమని అన్నారు. మారుతున్న టెక్నాలజీ మేరకు కేబుల్ టీవీలతో పాటు,కొత్త టెక్నాలజీతో నడుస్తున్న ఐపీ టీవీలను కూడా ప్రభుత్వం గుర్తించి ఐపీ టీవీలకు కూడా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. పెండింగ్ సమస్యలను పరిష్కరించి, కార్డుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కేబుల్, ఐపీ టీవీ చానల్స్ ప్రతినిధులు దేవేందర్ రెడ్డి, శుభాష్ గౌడ్, రవికుమార్, కుమారస్వామి, సుధాకర్ గౌడ్, బీజే రవికుమార్, భరత్ కుమార్, రాయపర్తి భానుప్రసాద్, పిట్ల ప్రతాప్, ఎం. కృష్ణ ప్రసాద్, బ్రహ్మం, గిరిబాబు, కళ్యాణ్ కుమార్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

కేపీహెచ్‌బీ 9వ ఫేజ్ నూతన వెల్ఫేర్ కమిటీ సభ్యులకు వడ్డేపల్లి రాజేశ్వరరావు అభినందనలు

వార్త సంధ్య కూకట్‌పల్లి:

కేపీహెచ్‌బీ కాలనీ 9వ ఫేజ్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు నూతన అధ్యక్షుడు జి. రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులందరికీ వడ్డేపల్లి రాజేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి, వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులతో ఆయన ఆత్మీయంగా మాట్లాడి, కాలనీలో నెలకొన్న సమస్యలు, చేపడుతున్న అభివృద్ధి పనులు మరియు స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ... కేపీహెచ్‌బీ 9వ ఫేజ్ కాలనీ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ



సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. త్వరలోనే కాలనీలో పర్యటించి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలిస్తానని, పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తూ, కమిటీ సభ్యులందరూ సమష్టిగా కాలనీ ప్రగతికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు. నేతల సన్మానంపై నూతన కమిటీ సభ్యులు రాజేశ్వరరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేపీహెచ్‌బీ కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతమ్ రెడ్డి, కమిటీ సభ్యులు కే. రాహుల్, కే. చంద్రమోహన్ రెడ్డి, ఎం. వీర గోవిందరావు, ఎన్. తిలక్ కుమార్, కృష్ణార్జున రెడ్డి, ఆర్. ఈశ్వర్ రెడ్డి, పీవీ సత్యనారాయణ, యాదిరెడ్డి, వై. వెంకటరత్నం, విజయ్ కుమార్, నాగేశ్వరరావు, రామకృష్ణ రాజు, మధుసూదన్ రెడ్డి, చారి, నందయ్య, బాబురావు, బి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణ సుందరీకరణకు సహకరించండి

- బయో మెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే చర్యలు..

- హుజూరాబాద్ మున్సిపల్ కమిషనర్ కిషన్ వెల్లడి



హుజూరాబాద్ అక్టోబర్-16 (వార్త సంధ్య)

హుజూరాబాద్ పట్టణ సుందరీకరణకు ప్రైవేటు ఆసుపత్రులు, మెడికల్ షాపులు, మెడికల్ ల్యాబుల యజమానులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కిషన్ కోరారు. వైద్య సంస్థల నుంచి వెలువడే బయో మెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో, మున్సిపల్ ట్రాక్టర్లలో వేయకుండా ప్రత్యేకంగా సేకరించే సంస్థలకు అందించాలని సూచించారు. ఈ మేరకు శుక్రవారం హుజూరాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలో ప్రైవేటు ఆసుపత్రులు, మెడికల్ షాపులు, మెడికల్ ల్యాబుల యజమానులు, మెడికల్ యూనియన్ నాయకులతో కమిషనర్ కిషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బయో మెడికల్ వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేయడం వల్ల ప్రజల ఆరోగ్యానికి, పర్యావరణానికి హాని కలిగే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల ప్రభుత్వ నిబంధనల ప్రకారం వ్యర్థాలను సురక్షితంగా తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి ఆర్థిక సంవత్సరంలో పురపాలక సంఘం నుంచి విధిగా ట్రేడ్ లైసెన్స్ పొందాలని వైద్య సంస్థల యజమానులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి బయో మెడికల్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారవేసే వారిపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పురపాలక సంఘ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి. కిరణ్, కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు కర్ర పాపిరెడ్డి, శ్రీమాత హాస్పిటల్ కార్యదర్శి సంగెం శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, దాసి కుమారస్వామి, డాక్టర్ శ్రీనివాస్, దుర్గ హాస్పిటల్ ప్రతినిధులు, మెడికల్ షాపులు, ల్యాబుల యజమానులు పాల్గొన్నారు.

బంగారు పోచమ్మ ఆలయంలో ఆధ్యాత్మిక సందడి

- సరస్వతీ దేవి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు..

- ప్రత్యేక పూజల్లో బీఆర్ఎస్ నాయకులు ఎడవెల్లి రఘు..



హైదరాబాద్ అక్టోబర్-16 (వార్త సంధ్య)

బంగారు పోచమ్మ అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. సరస్వతీ దేవి అలంకరణలో కొలువుదీరిన జగన్మాతను బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి, బోడకుంటి శ్రీనివాస్ తదితరులు భక్తిశ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. జగన్మాత బంగారు పోచమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారి కృపతో ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు. ఆలయంలో భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

హస్తినలో పరిమళించిన తెలంగాణ పూల పండుగ

తెలంగాణ భవన్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు





హైదరాబాద్ సిటీ ప్రతినిధి (వార్త సంధ్య)అక్టోబర్ 16,

: న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. గౌరీపూజతో ప్రారంభమైన ఈ వేడుకల్లో తెలంగాణ భవన్ రెసిడెంట్ కమిషనర్, స్పెషల్ సెక్రటరీ శ్రీ అద్వైత్ కుమార్ సింగ్, ఐఏఎస్ పాల్గొన్నారు. ఢిల్లీలోని వివిధ ప్రాంతాల నుంచి తెలంగాణవాసులు తరలివచ్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు, మహిళల ఆటపాటలతో భవన్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, పల్లె జీవనం, ప్రకృతి పట్ల మనకున్న ప్రేమను బతుకమ్మ పండుగ ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. అందరూ ఒకచోట చేరి, పాటలు పాడుతూ ఆనందాన్ని పంచుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అని అన్నారు. ఢిల్లీలో ఉన్నప్పటికీ ఇటువంటి వేడుకలు తెలంగాణతో మన అనుబంధాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు.పూలను సేకరించడం నుంచి బతుకమ్మలను అందంగా పేర్చడం వరకు మహిళలు ఎంతో శ్రద్ధ చూపుతారని, తమ ఆటపాటలతో పండుగకు జీవం పోస్తారని అన్నారు. అందమైన బతుకమ్మలను తీసుకువచ్చి వేడుకల్లో పాల్గొన్న మహిళలను అభినందించారు. పిల్లలకు మన పండుగలు, పాటలు, ఆచారాలను పరిచయం చేయడం ద్వారా సంస్కృతిని తరువాతి తరాలకు అందించాలని సూచించారు. మహిళలు బతుకమ్మల చుట్టూ చేరి, సంప్రదాయ పాటలు పాడుతూ ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. తెలంగాణ భవన్ అధికారులు, సిబ్బంది వేడుకల్లో పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం ప్రసాద వితరణ జరిగింది.

దసరా కానుకగా 51 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ ప్రకటించాలి

- రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రెస్మీట్



హుజూరాబాద్, అక్టోబర్-16 (వార్త సంధ్య)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు దసరా కానుకగా 51 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పీఆర్సీని వెంటనే ప్రకటించాలని తెలంగాణ కమర్షియల్ టాక్సెస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియాలకు అసోసియేషన్ తరఫున వినతిపత్రం పంపినట్లు తెలిపారు. పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేసి సంవత్సరాలు గడుస్తున్నా నివేదికపై నిర్ణయం తీసుకోకపోవడం వల్ల ఉద్యోగులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలు, మెడికల్ బిల్లులు, సరెండర్ లీవులు, జీపీఎఫ్ తదితర బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) కింద హెల్త్ కార్డుల పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతోపాటు రాష్ట్రంలోని ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని ముజాహిద్ హుస్సేన్ ప్రభుత్వాన్ని కోరారు.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

సంపాదకీయం

సింగరేణి పాలిట రాకాసి కాంగ్రెస్!



తెలంగాణలో ఉమ్మడి నాలుగు జిల్లాలలో సింగరేణి గోదావరికి పరివాహక ప్రాంతంలో ఏర్పడి ఉంటుంది. సింగరేణి ఉత్పత్తిలో రాష్ట్ర ప్రభుత్వ వాటా 51శాతం, కేంద్ర ప్రభుత్వ వాటా 49శాతంగా ఉంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 58 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం 40 ఏండ్లు, తెలుగుదేశం పార్టీ 17న ఏండ్లు పాలించాయి. కానీ సింగరేణి కార్మికుల సమస్యలను పట్టించుకోలేదు. సింగరేణి కార్మికుల కష్టాలను మానవీయ కోణంలో చూస్తేనే అర్థమవుతాయి. కీలకమైన సంస్థలో కార్మికుల పట్ల, వారికి అవసరమైన చట్టాలు, హక్కుల పట్ల పాలకులు విఫలమయ్యారు. కానీ ప్రత్యేక రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల గోస తీర్చింది. కానీ మళ్లే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పాత కష్టాలు తిరిగి మొదలయ్యాయి.

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యవేక్షణలో సింగరేణి అద్భుతమైన ప్రగతి సాధించింది. ఉద్యోగులు, కార్మికుల సంక్షేమం కోసం కేసీఆర్ అండగా నిలిచారు. కారుణ్య నియామకాలు కల్పించాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రయత్నిస్తే కొన్ని పార్టీల వారు ముఠాలుగా ఏర్పడి, సుమారు 17 కోర్టు కేసులు వేశారు. కేసీఆర్ న్యాయ నిపుణులను సంప్రదించి స్వతంత్ర సంస్థ అయిన సింగరేణిలో కారుణ్య నియామకాలకు మార్గం సుగమం చేశారు. తొమ్మిదిన్నరేండ్లలో 20 వేల కారుణ్య వరకు నియామకాలు చేపట్టారు. అలాగే రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా సింగరేణి కార్మికుల కుటుంబాలకు చెందిన 4,000 మందికి ఉద్యోగ అవకాశం కల్పించారు. సింగరేణిని లాభాల బాట పట్టించడంలో కీలక పాత్ర పోషించే ఉద్యోగులు, కార్మికులకు లాభాల్లో వాటా విషయంలో సమైక్య రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేశాయి. కేవలం 12 శాతం లాభాల పాట పంపిణీ చేశాయి. కేసీఆర్ సర్కార్ మాత్రం 20 శాతానికి పెంచింది. ఆ మొత్తాన్ని 2023 వరకు 32 శాతానికి తీసుకెళ్లింది. సింగరేణి కంపెనీ లాభాలు రూ.6,323 కోట్లు వస్తే రూ.2,360 కోట్లుగా చూపించి మిగతా ప్రాఫిట్‌ను సింగరేణి అభివృద్ధి పేరిట ఖర్చు చేస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలో అసలే కుంభకోణాల్లో కూరుకుపోయిన సింగరేణిలో ఉత్పత్తి తగ్గింది. లాభాలు రాలేని దుస్థితి నెలకొన్నది. సైట్ విజిట్ సర్టిఫికెట్ పేరిట అనుభవం ఉన్న కాంట్రాక్టర్లకు కాంగ్రెస్ పాలకులు పొగబెడుతున్నారు. బంధుమిత్రులకు టెండర్లు అప్పగిస్తున్నారు. ఇందులో ప్రధానంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బామ్మర్ది సృజన్‌రెడ్డికి చెందిన సోదా కన్‌స్ట్రక్షన్స్ కూడా ఉన్నదని తెరపైకి వచ్చింది. బీఆర్ఎస్ అధికారంలో సమయంలో ఓపెన్ టెండర్ల విధానం నిర్వహించారు. టెండర్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత భూపాలపల్లిలో ఒక్క ఓబీ టెండర్‌కు పిలిచి, ఇప్పుడు ఎవరికి లబ్ధి చేకూర్చడం కోసం సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తీసుకొస్తున్నారు? సింగరేణి కార్మికుల సంఖ్య 40,000 లో 20 వేల కార్మికులు బీఆర్ఎస్ హయాంలో కారుణ్య నియామకాలతో విధుల్లో చేరినవారే. గతంలో సింగరేణి కార్మికుల పిల్లలకు మాత్రమే మెడికల్ ఇన్వాల్యుయేషన్ ఉండేది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సింగరేణి కార్మికుల తల్లిదండ్రులకు కూడా పూర్తిస్థాయి నాణ్యమైన వైద్య సాయం అందించారు. ఇప్పుడు సింగరేణి కార్మికులు పెద్ద దవాఖానలకు పోతే వైద్యం చేసేందుకు నిరాకరిస్తున్నారు. సింగరేణి కార్మికుల నుంచి తీసుకునే ప్రొఫెషనల్ టాక్స్‌ను కేసీఆర్ హయాంలో రద్దు చేశారు. అలాగే ఆదాయపన్నును కూడా రద్దు చేసే దిశగా అసెంబ్లీలో తీన్మానం చేసి, పార్లమెంటుకు పంపించారు. ఈ విషయాన్ని కార్మిక లోకం గుర్తుంచుకోవాలి. సింగరేణిలో 49 శాతం వాటా ఉన్న కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు సింగరేణిలో జరుగుతున్న కుంభకోణాలు, అవినీతి టెండర్ల ప్రక్రియ గురించి ఎందుకు సీరియస్‌గా స్పందించడంలేదు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి వెంటనే స్పందించాలి. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సీబీఐ, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో దర్యాప్తు జరిపించాలి. అదేవిధంగా కార్మికుల చెమటోడ్చి సింగరేణికి ఆర్జించి పెట్టిన నిధుల నుంచి రూ.100 కోట్లను మెస్సితో ఫుట్‌బాల్ ఆడడానికి దుబారా చేసిన ఘనత రేవంత్‌రెడ్డిది. సింగరేణిలో అడుగడుగునా కుంభకోణాలు, అక్రమాలకు పాల్పడుతూ అందిన కాడికి దోచుకుంటూ సీఎం అంటే ప్రజల చీఫ్ మినిస్టర్‌గా కాకుండా కోల్ మాఫియా అవతారం ఎత్తారు. మరోవైపు ప్రైవేటీకరణకు కూడా కాంగ్రెస్ పాలకులు మంతనాలు నడుస్తున్నాయని చర్చ జరుగుతున్నది. ఇందుకు పెద్దల సమక్షంలోనే డైరెక్షన్స్ అందుతున్నాయని తెలుస్తున్నది. అలాంటి ప్రయత్నాన్ని ప్రభుత్వాలు రద్దు చేసుకోకపోతే ఎన్నో పోరాటాల చరిత్ర గలిగిన సింగరేణి కార్మికులు మరొక ఉద్యమానికి సిద్ధమవుతారు. బొగ్గు కుంభకోణాల్లో కూరుకుపోయిన కాంగ్రెస్ పతనం ఖాయమని కార్మిక లోకం హెచ్చరిస్తున్నది.

ఎల్‌నినోలో విద్యుత్ సమస్యను ఎదుర్కోవడం ఎలా?



తెలంగాణ విద్యుత్ రంగం ఒక కీలకమైన మలుపు వద్ద నిలబడింది. ఒకప్పుడు వేసవిలో మాత్రమే విద్యుత్ డిమాండ్, వినియోగం గరిష్ఠ స్థాయికి చేరుతుందనే భావనను ప్రస్తుతం తలక్రిందులు చేస్తున్నది. ఈ వర్షాకాలం సెప్టెంబర్ నెల ముగిసే సమయానికి రాష్ట్ర విద్యుత్ డిమాండ్ 20,000 మెగావాట్లకు చేరువైంది. ఎన్‌నినో ప్రభావం వలన ఏర్పడిన అనూహ్య పరిణామమిది. సెప్టెంబర్ చివరి రోజుల్లో 19,000 మెగావాట్లు దాటిన డిమాండ్ అక్టోబర్ 1న 19,892 మెగావాట్లకు చేరుకోవడం భవిష్యత్తులో ఏర్పడబోయే పరిస్థితులకు ఒక హెచ్చరిక. వాతావరణ మార్పులు, వర్షాభావం, వ్యవసాయ బోర్ల వాడకం, లిఫ్ట్ ఇరిగేషన్ పంపింగ్, పట్టణీకరణ, పరిశ్రమలు, ఉక్కపోత కారణంగా పెరిగిపోయిన కూలింగ్ వ్యవస్థల వినియోగం, డేటా సెంటర్లు, ఎలక్ట్రిక్ వాహనాలు తదితరాలన్నీ కలిపి తెలంగాణ విద్యుత్తు వ్యవస్థను తీవ్ర ఒత్తిడికి గురిచేస్తున్నాయి ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల సాధారణ పరిస్థితుల్లో తగ్గిపోవాల్సిన వ్యవసాయ విద్యుత్ వినియోగం పెరిగిపోయింది. భూగర్భజలమట్టాలు పడిపోవడం వలన బోర్లను ఎక్కువసేపు నడపడంతో విద్యుత్ వినియోగం, డిమాండ్ భారీగా పెరిగిపోయింది. ఇదే సమయంలో భారీ ఎత్తిపోతల పథకాలు విద్యుత్ వినియోగం వలన డిమాండ్ అసాంతం పెరిగిపోయింది. భవిష్యత్తులో నీటి అవసరాలు పెరిగే కొద్దీ లిఫ్ట్ వినియోగం మరింతగా పెరగవచ్చు. ఇప్పటికే డిమాండ్ 20వేల మెగావాట్లకు చేరుకున్నదంటే రాబోయే యాసంగి కాలానికి 25,000 మెగావాట్ల డిమాండును దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలను రూపొందించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. బహిరంగ మార్కెట్లో ఖరీదైన విద్యుత్తును కొనడం కాకుండా భవిష్యత్తు అవసరాలకు సరిపడా ఉత్పత్తి, సరఫరా, నిల్వ సామర్థ్యం, పంపిణీ వ్యవస్థలను సిద్ధం చేసుకోవాల్సిన అవసరం ఉంది. పెరుగుతున్న డిమాండును తీర్చడానికి కేవలం పగటిపూట అందుబాటులో ఉండే సోలార్, నీటి లభ్యత మీద ఆధారపడే జలవిద్యుత్‌లపై ఆధారపడకుండా బేస్‌లోడ్‌గా పరిగణించబడే థర్మల్ విద్యుత్ కేంద్రాలను పూర్తి సామర్థ్యంతో నడపడానికి అవసరమైన బొగ్గు నిల్వలు, అత్యవసర పరికరాలను సంసిద్ధం చేసుకోవాల్సిన అవసరముంది. నాణ్యమైన బొగ్గు సరఫరా చేయడానికి సింగరేణి సంసిద్ధంగా లేని ప్రస్తుత పరిస్థితుల్లో కోల్ ఇండియా, మహానది కోల్ ఫీల్డ్, నైనీ బొగ్గు గనిలాంటి వివిధ మార్గాల ద్వారా తెలంగాణ ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన 30-40 మిలియన్ టన్నుల బొగ్గు అవసరాలకు యుద్ధప్రాతిపదికన ఉపక్రమించాలి. థర్మల్ కేంద్రాలను పీక్ డిమాండును తట్టుకోవడానికి, గ్రిడ్ బ్యాలెన్సింగ్ చేయడానికి నేర్పుగా ఉపయోగించుకోవాల్సిన సందర్భం. హైదరాబాద్ మహానగరం, పారిశ్రామిక కారిడార్లు, కొత్త డేటా సెంటర్ల కోసం ట్రాన్స్‌మిషన్ ప్లానింగ్ అవసరం. ఇప్పటికే ఒత్తిడికి గురవుతున్న 400 కెవి, 220 కెవి, 132 కెవి ఇహెచ్‌టి సబ్-స్టేషన్లను గుర్తించి డిమాండును తట్టుకునే ప్రత్యామ్నాయ మార్గాలను యుద్ధప్రాతిపదికన ఎంచుకోవాలి. అవసరమైన చోట హెచ్‌టియల్‌యస్ కండక్టర్ వాడడం ద్వారా ఫీడర్ల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. డిమాండు హెచ్చరికలు ఉన్న చోట అదనపు పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసుకోవాలి. పంపిణీ వ్యవస్థలో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు, 33 కెవి, 11 కెవి ఫీడర్లు, 33/11 కెవి సబ్- స్టేషన్లు, ఎక్కడెక్కడ ఓవర్‌లోడ్ అవుతున్నాయో గుర్తించి ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యం పెంపు, ఫీడర్ల విభజన, నూతన సబ్-స్టేషన్లు, లైన్ల నిర్మాణం చేపట్టి పంపిణీ రంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరముంది. గ్రామీణ ప్రాంతాల్లోని సబ్-స్టేషన్లలో కెపాసిటర్ బ్యాంకులను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు మెరుగైన ఓల్టేజీతో నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి వీలుంటుంది. గ్రామాల వారీగా రైతులతో ముఖాముఖి సమావేశాలను ఏర్పాటు చేసి నీటి, విద్యుత్ యాజమాన్య పద్ధతులతో చైతన్యపరచాలి. రాబోవు కరువు పరిస్థితులను ఎదుర్కోవడానికి రాష్ట్రస్థాయి నుండి మండలస్థాయి వరకు నోడల్ టీంలను ఏర్పాటు చేయాలి. విద్యుత్తు, మండల అభివృద్ధి, రెవెన్యూ, పంచాయత్‌రాజ్, ఇరిగేషన్, మంచినీటి సరఫరా, వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులను ఇందులో చేర్చి గ్రామాల వారీగా పర్యటించి రైతులను, ప్రజలను చైతన్యపరచాలి. ఎక్కువ నీటిని తోడివేసే వరిపంటలకు బదులుగా పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, జొన్న, తృణధాన్యాలు, వేరుశెనగ లాంటి ఆరుతడి పంటల దిశగా రైతులను మళ్ళించాలి. పశువులకు అవసరమైన గడ్డి విత్తనాలను, పంట విత్తనాలను, ఎరువులు, పురుగు మందులు, రైతులకు ఉచితంగా అదించాలి. నీటిని సమర్థవంతంగా ఉపయోగించే డ్రిప్, స్పింక్లర్ల లాంటి పరికరాలను సీలింగ్ లేకుండా రైతులకు నామమాత్రపు ధరలకు అందుబాటులో ఉంచాలి. రైతు పంటలకు బీమా సౌకర్యం కల్పించడమే కాకుండా అవసరమైన మేరకు పంట నష్టపరిహారం చెల్లించాలి. ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయడం ఈ సందర్భంగా అత్యంత ఆవశ్యకం. పట్టణ ప్రాంతాల్లో విద్యుత్తు పొదుపు, ఫైవ్‌స్టార్ రేటింగ్ పరికరముల వాడకం, కూలింగ్ వ్యవస్థలను పొదుపుగా వాడకం గురించి ప్రజలకు వివరించే కార్యక్రమాలు చేపట్టాలి. కరెంటును విలాస వస్తువుగా కాకుండా అత్యవసరమైన వస్తువుగా భావించి పొదుపుగా వాడుకోవాల్సిన గడ్డుకాలంలో బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

భారత్‌లో స్టార్‌లింక్ వివాదం



అమెరికన్ బిలియనీర్ ఎలాన్ మస్క్ వ్యాపార కుటుంబ వ్యాపారాలు ఇప్పటికే అనేక వివాదాలు సృష్టిస్తూ తెలుస్తుండగా, ఇటీవల గూగుల్, రేడియో బెట్టి స్వరూపంలో వివాదం ప్రారంభమైంది. ప్రపంచ వ్యాప్తంగా వేలాది చిన్న భారత్ దేశానికి దిగుమతి చేసుకునే ఆలోచన ఇన్ని సమస్యలకి నాందిగా మారి వివాదాస్పదమైంది. భారత్‌లో పరిణామాలు అనుగుణంగా ఆఫ్రికా ప్రజలను నేడు వేధిస్తున్నట్లు తెలుస్తోంది. విదేశీ భాగస్వామ్యం స్పష్టతలేదు అంటున్నారు. భారత్‌కు సిగ్నల్స్ ఎలా అందుతాయి? ఇతర దేశాల మస్క్ వర్సెస్ మోదీగా మారుతుందంటారా? ఈ రకమైన వివాదాస్పదంగా దర్శనమిస్తోంది. అయితే, ఈ గొడవలకు కేవలం ఒక శ్రామిక పోటీయే కాకుండా చాలా దేశాల భద్రతా తీవ్రతలు, మిగిలిన భాగస్వామ్య సంబంధంలేని విదేశాలు శాటిలైట్ సేవలు విస్తరిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. మస్క్ సంస్థకు చెందిన డిజిటల్ స్పేస్‌లో మస్క్ యజమానితో ఒక ఒప్పందం కుదుర్చుకోలేదన్న నిరసనగా స్పేస్ ఎక్స్ 'ఫ్రీ వెబ్' సంస్థతో అవసరం లేకుండా, అంతరిక్షంలో ఉన్న వేలాది ఉన్న ఉపగ్రహాల ద్వారా నేరుగా భారత్‌పై ఉన్న టీవీ, గేమింగ్‌ను స్టార్‌లింక్ ప్రసారం చేయగల సామర్థ్యాన్ని కలిగివుండటమే లోక్‌సభలోని వివిధ గ్రూపులు ఆక్షేపిస్తున్నాయి. పరిశ్రమల గ్రామీణులు ఈ ఆందోళనను సొమ్ము చేసుకుందుకు భారత్‌లో ప్రవేశించడమే లక్ష్యంగా గౌతమ్ అదానీ వంటి ప్రముఖులు తప్పుబడుతున్నారు. అయితే నిబంధనలు.. "స్పెక్ట్రమ్ వేలంపాటపై వస్తున్న వార్తలను టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) లేదా, టెలికాం మంత్రిత్వశాఖల ఆధారంగా నివేదికలు వచ్చాయి. అసలు వివాదానికి ప్రధాన కారణం ఏంటంటే సాంకేతిక వర్గాల సమాచారం ప్రకారం ప్రపంచంలోనే అత్యుత్తమ సేవలు అందిస్తామని బిలియనీర్ ప్రశాంతంగా ప్రకటించడమే ముఖ్య వాదన కాగా, రేడియో స్పెక్ట్రమ్ వేలం ద్వారా మాత్రమే కేటాయించాలని, అప్పుడే లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్ ఉంటుందని అంబానీ, సునీల్ మిత్తల్‌తో పాటు చెప్తున్నారు. డిజిటల్ టెలికాం రంగాన్ని భద్రత, దేశీయ లోకలైజేషన్ అంశాల ప్రకారం అధికారికంగా కాపాడాలి. టెలికామ్ పరికరాలు లేదా రేడియో తరంగాల్లో భద్రతా అంశాలు, దేశీయ ఏజెన్సీలు లేదా సిగ్నల్ నిఘా వేయడం సులభం చేయాలని ఉపగ్రహ వ్యవస్థలు డిమాండ్ చేస్తున్న అంశాలను కేంద్ర నివేదికలు క్షుణ్ణంగా పరిశీలిస్తాయి. టెలికాం నిబంధనలన్నీ పాటించాల్సిందేగా, స్పష్టంగా ఉన్నాయని, స్టార్‌లింక్ సాధించే ఇతర సేవలకు నిబంధనల అమలు చేసే ప్రక్రియ మిగిలిన దేశాల్లో ఉన్నట్లుగా కేటాయింపుల సంస్కరణ లపై స్పష్టం చేసింది. ఈ వ్యాపార పోటీ తీవ్ర స్థాయిలో ఉందనే భావిస్తున్నారు. ప్రత్యర్థి లక్ష్మణరేఖ దాటితే ప్రభుత్వ ప్రయోజనాలకి ఆటంకం కలుగుతుందని భయపడుతున్నారు. దేశభక్తి ఈ పరిణామం కాదో.. అని ప్రశ్నించే వారి సంఖ్య నాటి నుండి నేటి వరకు పెరుగుతోందని స్పష్టంగా చెప్పారు. దీంతో మస్క్ తొందరపడాలా, లేక నేరుగా ప్రతిపాదనలు అని అడిగారా? ఇది తెలంగాణ స్పేస్ రీసెర్చ్ ట్రస్ట్ ఈ వివాదాన్ని స్వీకరించి పనిచేస్తోంది అని చెప్పడం గమనార్హం. అయితే ఉమ్మడి వ్యాపారాల ప్రయోజనం ఏంటంటే కాంగ్రెస్ నాయకులు ప్రధాని మోదీని సంప్రదించనందుకు విమర్శించారు. బాధ్యత లేకుంటే ప్రధాని మోదీ, బిలియనీర్ తిలక్‌తో ఎలాంటి సంబంధాలు లేకున్నా మాట్లాడారా, స్పేస్ ఎక్స్, టెస్లా సంస్థల కార్యకలాపాలను విస్తరించడానికి భారత్ పర్యటనకు రాబోతారని వ్యాఖ్యానించారు. నిజానికి భారత్ నిబంధనలను బేఖాతరు చేసే విధంగా కంపెనీ వైఖరి లేదని స్పష్టం చేసినా, భద్రతాపరమైన వివరాలు ఇవ్వడానికి మస్క్ స్పందించలేదు. పిటిషన్ల సమాచారాన్ని సమగ్రంగా పరిశీలించిన భారత ప్రభుత్వం ఇతర నిబంధనలను పాటించాలని స్పష్టం చేసింది. మరొకవైపు, ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానం చాలా వరకు వ్యాపారాన్ని మార్చేసిందని, కానీ భద్రతాపరంగా ప్రమాదాల నివారణకు ప్రైవేటు సంస్థల కార్యకలాపాలను కట్టడి చేయాలని రక్షణ నిపుణులు పేర్కొంటున్నారు. మస్క్ ప్రవర్తన ఆధారంగా శాటిలైట్ నెట్‌వర్క్‌పై ఆధారపడే రోజుల్లో ఆయన తక్షణమే తన నిర్ణయాలను మార్చుకుంటే భారత్‌కు చాలా సమస్యలు ఎదురవుతాయని భావిస్తున్నారు. కాబట్టి, ఇతర నిబంధనలను విధిస్తూ స్పెక్ట్రమ్ కేటాయింపులపై నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నారు. స్టార్‌లింక్ భారత తీరాలకు రావడం ద్వారా దేశీయంగా కొన్ని టెలికామ్ కంపెనీలు సవాళ్లను ఎదుర్కొంటాయని, మస్క్ విస్తరణ విధానం వల్ల వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందుతాయని మరికొందరు వాదిస్తున్నారు. అయితే వ్యాపార పోటీలో ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనేది ప్రస్తుతం వేచి చూడాల్సి ఉంది.

తప్పుడు అఫిడవిట్‌లపై పౌరులు ఫిర్యాదు చేయొచ్చు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16

ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన అభ్యర్థులు తమ ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు వివరాలు సమర్పిస్తే దానిపై ప్రజాప్రతినిధుల చట్టం కింద ప్రైవేట్ పౌరులు క్రిమినల్ ఫిర్యాదులు దాఖలు చేయవచ్చునని శుక్రవారం జస్టిస్‌లు దీపాంకర్ దత్తా, షీల్ నాగులతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఇటువంటి కేసుల్లో



ఫిర్యాదు దాఖలు చేసేందుకు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 195 కింద ఉన్న ఆంక్షలు అడ్డుకావని సుప్రీంకోర్టు పేర్కొంది. సంబంధిత కోర్టు అధికారికంగా లిఖితపూర్వక ఫిర్యాదు దాఖలు చేస్తే తప్ప కొన్ని నిర్దిష్ట క్రిమినల్ నేరాలను క్రిమినల్ కోర్టులు నేరుగా విచారణకు స్వీకరించకుండా ఆ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని సెక్షన్ 195 నిరోధిస్తుంది.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

కౌమార బాలికలకు మునగ ఆకుల చపాతీ పిండి పోషకాహారం

-డాక్టర్ నవ్య రావు,సర్పంచ్ ప్రతిమ



రామగిరి,అక్టోబర్-16 (వార్త సంధ్య)
తక్కువ బరువుతో ఉన్న కౌమార బాలికలకు మునగ ఆకుల చపాతీ పిండి పోషకాహారం చాలా ఉపయోగకరమైనదని రామగిరి రత్నాపూర్ కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ బైరినేని నవ్య రావు, సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు అన్నారు.రత్నాపూర్‌లో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమంనిర్వహించారు.కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని రామగిరిఖిల్లా కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో "తక్కువ బరువుతో ఉన్న కౌమార బాలికలకు మునగ ఆకుల చపాతీ పిండి పోషకాహార అనుబంధంగా వినియోగం" అనే అంశంపై ప్రధమ శ్రేణి ప్రదక్షణ క్షేత్రం నిర్వహించారు.
ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ నవ్యరావు మాట్లాడుతూ,మునగ ఆకుల్లో విటమిన్లు, ఖనిజ లవణాలు,కాల్షియం,ఇనుము, ప్రోటీన్లు తదితర పోషకాలు సమృద్ధిగా ఉంటాయని వివరించారు.మునగ ఆకుల పొడిని చపాతీ పిండిలో తగిన మోతాదులో కలిపి వినియోగించడం ద్వారా రోజువారీ ఆహారంలో పోషక విలువలను పెంచుకోవచ్చని తెలిపారు.కౌమార దశలో బాలికల శారీరక ఎదుగుదల,ఆరోగ్య పరిరక్షణకు సమతుల్య ఆహారం ఎంతో ముఖ్యమని,ఆకుకూరలు,పప్పుధాన్యాలు, పాలు, ఇతర పోషకాహార పదార్థాలను నిత్య ఆహారంలో భాగంగా చేసుకోవాలని సూచించారు.తక్కువ బరువుతో ఉన్న బాలికలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,అవసరమైతే వైద్యుల సలహా తీసుకోవాలని వివరించారు.రత్నాపూర్ గ్రామ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు కార్యక్రమంలో పాల్గొని బాలికలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకొని ఆరోగ్యంగా ఎదగాలని సూచించారు. గ్రామీణ మహిళలు,బాలికలు కృషి విజ్ఞాన కేంద్రం అందించే శిక్షణలు,అవగాహన కార్యక్రమాలు,సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ప్రోత్సహించారు.గ్రామీణ ప్రాంతాల్లో బాలికల పోషకాహార స్థితిని మెరుగుపరచడం,స్థానికంగా లభించే పోషక విలువలు కలిగిన ఆహార వనరుల వినియోగంపై అవగాహన కల్పించడం ఈ ప్రదర్శనా కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని డాక్టర్ నవ్య తెలిపారు.ఈ సందర్భంగా పలువురు బాలికలు,మహిళలకు ఉచితంగా ఈ పౌష్టికాహార పిండిని పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాద్రావు.ప్రవళిక ప్రశాంత్,సెక్రటరీ గంగుల.సంతోష్,వార్డ్ సభ్యులు పబ్బా.ప్రవంతి వెంకటేష్,కెక్కర్ల ఉష అశోక్,బత్తిని.ప్రశాంత్,బత్తుల రాజమని రమేష్,కలవేన రవి,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి రాజు రెడ్డి

-బోడుప్పల్ సర్కిల్ 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియామకం.
-శుభాకాంక్షలు తెలిపిన బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి.



మేడిపల్లి, అక్టోబర్-16 (వార్త సంధ్య)
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ 12వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా సింగిరెడ్డి రాజు రెడ్డి నియమితులయ్యారు.ఈ సందర్భంగా బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి రాజు రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ ఆయనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేయాలని ఆకాంక్షించారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేలా ముందుండి పనిచేయాలని సూచించారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవలో ముందుకు సాగుతూ, నాయకుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు.సేవా దృక్పథంతో పార్టీకి మరింత గుర్తింపు తీసుకువస్తూ, భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సింగిరెడ్డి పద్మారెడ్డి ఆకాంక్షించారు. ఈ నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

పారిశుద్ధ్య కార్మికుల సేవలు గణనీయం

-సామగ్రి పంపిణీ చేసిన సర్పంచ్ ప్రతిమ



రామగిరి,అక్టోబర్-16 (వార్త సంధ్య)
దసరా పండుగను పురస్కరించుకుని రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులకు పారిశుద్ధ్య సామగ్రిని శుక్రవారం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు పంపిణీ చేశారు. గ్రామంలో పరిశుభ్రతను కాపాడుతూ ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా సర్పంచ్ పేర్కొన్నారు.ఎండ,వానలను సైతం లెక్కచేయకుండా గ్రామ వీధులు, పరిసరాలను శుభ్రంగా ఉంచేందుకు కార్మికులు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.పండుగల సమయంలో గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.దసరా పండుగ సందర్భంగా కార్మికులకు అవసరమైన పారిశుద్ధ్య సామగ్రిని అందించడం ద్వారా వారి విధుల నిర్వహణకు సహకారం అందించడమే లక్ష్యమని తెలిపారు.గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని,చెత్తను రోడ్లపై వేయకుండా నిర్దేశించిన ప్రదేశాల్లోనే వేయాలని కోరారు.గ్రామ అభివృద్ధితో పాటు పారిశుద్ధ్య నిర్వహణకు గ్రామపంచాయతీ తరపున నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు తెలిపారు. 15మంది సిబ్బందికి సబ్బులు,కొబ్బరి నూనె,సర్ఫ్, టూత్ పేస్ట్,ఒకొక్క జత డ్రెస్ లు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాద్రావు.ప్రవళిక ప్రశాంత్,సెక్రటరీ గంగుల.సంతోష్,వార్డ్ సభ్యులు పబ్బా.ప్రవంతి వెంకటేష్,కెక్కర్ల ఉష అశోక్,బత్తిని.ప్రశాంత్,బత్తుల రాజమని రమేష్,కలవేన రవి,కారోబార్ కొండపర్తి శ్రీనివాస్,గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

జి.ఎం కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ వేడుకలు



రామగిరి,అక్టోబర్-16 (వార్త సంధ్య)
బతుకమ్మ సంబురాలను పురస్కరించుకొని శుక్రవారం నాడు రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జి.ఎం.కార్యాలయ ఆవరణలో నిర్వహించిన బతుకమ్మ ఆట-పాట కార్యక్రమంలో వివిధ విభాగాల మహిళా అధికారులు,ఉద్యోగులు,కాంట్రాక్టు ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని,పూలను దేవతలుగా పూజిస్తూ,ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ ఆడబిడ్డలందరూ ఎంతో ఉత్సాహంతో జరుపుకునే పండుగ అన్నారు.తొమ్మిది రోజుల పాటు జరుపుకొనే ఈ పండుగ గొప్పతనాన్ని రాబోయే తరాలకు కూడా తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉందన్నారు.ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆర్.జి-3 ఏరియా ఇంచార్జ్ సేవా అధ్యక్షురాలు వెంకటలక్ష్మీ నాగేశ్వరరావు బతుకమ్మ ఆట-పాటలో పాల్గొని మహిళా ఉద్యోగుల్లో ఉత్సాహం నింపారు.సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 18న సాయంత్రం 06:00 గంటలకు స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ,ఫ్యామిలీ డే వేడుకల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు.కార్యక్రమంలో ఎస్వోటుజిఎం బండి సత్య నారాయణ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం,ఐ ఈ డిజియం బి.టి.మురళీ కృష్ణ,ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ,ఏరియా సెక్యూరిటీ అధికారి కోల శ్రీనివాస్ తో పాటు అధికారులు,ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయులు జంగం విజయ్ కన్ను మూత

-టీయూడబ్ల్యూజే (ఐజే యు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్ర గాఢ సంతాపం



అక్షర వేదంఅక్టోబర్-16 (వార్త సంధ్య)
మెట్‌పల్లి పట్టణానికి చెంది న సీనియర్ పాత్రికేయులు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్య క్షులు జంగం విజయ్ అనా రోగ్యంతో కన్నుమూశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో చికిత్స పొందు తూ శుక్రవారం తుదిశ్వాస విడిచారు.ఆయన మృతితో మెట్‌పల్లి పాత్రికేయ రంగం లో విషాదం అలుముకుంది. సుదీర్ఘకాలంగా పాత్రికేయ రంగంలో సేవలందించిన జంగం విజయ్ మృతి పట్ల జర్నలిస్టు సంఘాల ప్రతిని ధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్య క్తం చేశారు. సహచర పాత్రి కేయుడిని కోల్పోవడం బా ధాకరమని, ఆయన మర ణం పాత్రికేయ రంగానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టీయూడ బ్ల్యూజే (ఐజేయు) మెట్‌ప ల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బూ రం సంజీవ్, కార్యదర్శి మ హమ్మద్ అజీమ్ మాట్లాడు తూ జంగం విజయ్ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చే శారు. ఆయన కుటుంబ స భ్యులకు ప్రగాఢ సానుభూ తి తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆ కాంక్షించారు.జంగం విజయ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబా నికి తమ సంఘం అండగా ఉంటుందని, వారి దుఃఖం లోభాగస్వాములమవుతున్నామని తెలిపారు. ఆయ న మృతి పట్ల టీయూడ బ్ల్యూజే (ఐజేయు) మెట్‌ప ల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ప్ర గాఢ సంతాపం వ్యక్తం చేశారు.

మెట్ పల్లి మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో జగ్గసాగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-వైద్యాధికారులు డాక్టర్ వాణి రెడ్డి,డాక్టర్ శివాని రెడ్డి



/మెట్ పల్లి అక్టోబర్-16 (వార్త సంధ్య)
మెట్ పల్లి మండల వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జగ్గసాగర్‌లో బతుకమ్మ సం బరాలను ఘనంగా నిర్వ హించారు. తెలంగాణ సం స్కృతి, సంప్రదాయాలకు ప్ర తీకగా నిలిచే బతుకమ్మ పం డుగను పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని వేడు కలను నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ వాంటెల వాణి రెడ్డి, డాక్టర్ శివాని రె డ్డి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దు స్తులు ధరించి, రంగురంగు ల పూలతో బతుకమ్మలను అందంగా అలంకరించి, బ తుకమ్మ పాటలు పాడుతూ సంతోషంగా సంబరాలు జ రుపుకున్నారు.తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవా నికి, ప్రకృతిపై ప్రేమకు,ఐక్య మత్యానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహ లతో జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు తెలిపా రు. ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉద్యోగుల మధ్య స్నేహభావాన్ని, ఐక్య తను పెంపొందించడంతో పాటు తెలంగాణ సంప్రదా యాలను భావితరాలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌సెంట ర్ వైద్యులు,సీహెచ్ఓ వెంక ట లక్ష్మి, సూపర్‌వైజర్లు రమే ష్, జగన్నాథం, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పా ల్గొని బతుకమ్మ సంబరాల ను విజయవంతం చేశారు.

దుర్గాదేవి సేవా సమితికి 800 స్టీల్ ప్లేట్ల అందజేత.



అ మల్లాపూర్ అక్టోబర్-16 (వార్త సంధ్య)
మండల లో ని రాఘవపేట గ్రామంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా దుర్గాదేవి సేవా సమితికి 800 స్టీల్ ప్లేట్లను విరాళంగా అందించిన నత్తి శేఖర్ (విజన్ స్కూల్ కరస్పాండెంట్), నత్తి రాము -- లక్ష్మణ్ (1వ ఉ 8వ వార్డు సభ్యులు) తమ తండ్రి స్వర్గీయ నత్తి లక్ష్మీరాజ్యం గారి జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మరియు తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, తన చేతుల మీదుగా దుర్గాదేవి సేవా సమితికి స్టీల్ ప్లేట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాఘవపేట గ్రామ ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



రామగిరి,అక్టోబర్-16 (వార్త సంధ్య)
రామగిరి మండలం పన్నూర్ గ్రామపంచాయతీ పరిధిలోని సెంటినరి కాలనీ టౌన్, సింగరేణి జోన్-1 క్వార్టర్స్‌లో దుర్గామాత కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపాన్ని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, స్థానిక సర్పంచ్ చిందం మహేష్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా తొట్ల తిరుపతి యాదవ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. అనంతరం ఉత్సవ కమిటీ నిర్వాహకులు మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ తో పాటు స్థానిక సర్పంచ్ చిందం మహేష్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి, మాజీ ఎంపీపీ ఆరెల్లి దేవక్క, కొమురయ్య గౌడ్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు.తిరుపతి యాదవ్ మాట్లాడుతూ,దుర్గామాత ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ,ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్న దుర్గాదేవి కమిటీ యువ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో సెంటినరి కాలనీ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది సమ్మయ్య, సెంటినరి కాలనీ టౌన్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రాళ్లబండి ఉమాదేవి, దుర్గాదేవి కమిటీ యువ సభ్యులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వార్తసంధ్య
www.vaarthasandhya.com

అమెరికా-పాక్ మధ్య యుద్ధం వస్తే బీజేపీ పాక్‌వైపే



జైపూర్, అక్టోబర్-16 (వార్త సంధ్య)

ఒక వేళ యూఎస్-పాకిస్థాన్ మధ్య యుద్ధం ఏర్పడితే భౌగోళిక సామీప్యత దృష్ట్యా బీజేపీ.. పొరుగుదేశమైన పాకిస్థాన్‌కే మద్దతు ఇస్తుందని రాజస్థాన్ బీజేపీ అధ్యక్షుడు మదన్ రాథోడ్ తెలిపారు.ఒక బహిరంగ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 'అమెరికా-పాకిస్థాన్ దేశాల మధ్య యుద్ధం కనుక వస్తే బీజేపీ ప్రభుత్వం పాకిస్థాన్ తరపునే ఉంటుంది, అది మన పొరుగుదేశం.' అని పేర్కొన్నారు. 'కానీ మన మధ్య ఏదైనా సమస్య తలెత్తినప్పుడు మనం భారతదేశం పక్షాన నిలబడతాం కదా. మనం అర్థం చేసుకోవాల్సింది ఇదే.' అని ఆయన తెలిపారు. బీజేపీ నేత వ్యాఖ్యలపై కాంగ్రెస్, ఇతర విపక్షాలు మండిపడ్డాయి.

నిరసనలతో ఈసీ వెనుకడుగు

24 గంటల్లో రెండు కీలక చర్యలపై ఉత్తర్వులు

17 రాష్ట్రాలు, యూటీల్లో 'సర్'కు బదులుగా ఎస్ఎస్ఆర్ అమలు

రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాల పీడీఎఫ్ కాపీలపై హామీ



న్యూఢిల్లీ, అక్టోబర్-16 (వార్త సంధ్య)

: ప్రత్యేక సమగ్ర సమీక్ష(సర్) ప్రక్రియపై తీవ్ర నిరసనల నేపథ్యంలో ప్రతిపక్షాలతో దీర్ఘకాలంగా విభేదాలకు కారణమవుతున్న రెండు అంశాలపై ఎన్నికల సంఘం తన వైఖరిని మార్చుకున్నట్టు కనిపిస్తున్నది. గడచిన కొంత కాలంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్న ఎన్నికల సంఘం గత 24 గంటల్లో రెండు ప్రధాన నిర్ణయాలను తీసుకున్నది. అందులో భాగంగా కొత్త ఓటర్లను నమోదు చేసేందుకు 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాల ప్రత్యేక సారాంశ సమీక్ష(ఎస్ఎస్ఆర్)ప్రక్రియను చేపడుతున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా మొదటిసారిగా ఎన్నికల సంఘం రాజకీయ పార్టీలకు తుది ఓటర్ల జాబితాలకు చెందిన శోధించగలిగే పీడీఎఫ్ ప్రతులను అందచేస్తామని హామీ ఇచ్చింది.తద్వారా ఇంతకాలం తాను అనుసరిస్తూ వచ్చిన పాత వైఖరిని మార్చుకుంది. ఈ రెండు అంశాలను ఇటీవలి సంవత్సరాలలో ప్రతిపక్షాలు పదేపదే లేవనెత్తాయి. 2018లో కాంగ్రెస్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన తర్వాత గోప్యతా సమస్యలను ఉటంకిస్తూ యంత్రాలు చదవగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయడాన్ని ఈసీఐ స్వయంగా వ్యతిరేకించింది. కాగా, ఇప్పుడు తాజాగా తీసుకున్న నిర్ణయంతో ఎన్నికల సంఘం తన నిర్ణయాన్ని తానే మార్చుకున్నట్టు సూచించింది. ఇప్పటివరకు ఈసీఐ కేవలం చిత్రం మాత్రమే ఉన్న లేదా స్కాన్ చేసిన పీడీఎఫ్‌లను మాత్రమే అందించింది. వీటిలో శోధించడం సాధ్యం కాదు. సాధారణంగా వీటిలోని పదాలు ఎంచుకోవడం, శోధించడం లేదా కాపీ చేయడం కూడా కుదరదు.

డ్రగ్స్‌ను అడ్డుకున్నందుకు పంజాబ్‌లో మరో హత్య



శ్రీహరిగోవింద్‌పూర్ అక్టోబర్-16 (వార్త సంధ్య)

డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమకారుడు పర్వీందర్ సింగ్ ఝటా దారుణ హత్య మరువక ముందే అదే తరహాలో మరో దారుణం చోటుచేసుకుంది. పంజాబ్‌లోని శ్రీహరిగోవింద్‌పూర్ పరిధిలోని పన్నవాన్ గ్రామంలో మత్తు పదార్థాల విక్రయాలను అడ్డుకున్నందుకు బిక్రమ్ సింగ్(40)తో పాటు మరో ఇద్దరిపై దుండగులు పదునైన ఆయుధంతో దాడి చేశారు.ఈ దాడిలో సింగ్ అక్కడికక్కడే మృతిచెందగా, మిగిలిన ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఔషధ షాపుల్లో మత్తు కలిగించే పదార్థాల అక్రమ విక్రయాలపై ఝటా మాన్సాలోని ఒక మెడికల్ స్టోర్‌లో ఫేస్‌బుక్ లైవ్ నిర్వహిస్తుండగా హత్యకు గురయ్యాడు. ఈ ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు.

పేదల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు దళారుల వేలం!

1.34 ఎకరాల్లో నిర్మాణాలు.. బి-బ్లాక్‌లో 84 ఖాళీ ఇళ్లపై వివాదం!

మన్సూరాబాద్‌లో సుమారు 1.34 ఎకరాల విస్తీర్ణంలో రెండు బ్లాకులుగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించినట్లు స్థానికులు చెబుతున్నారు. వీటిలో బి-బ్లాక్‌లో ఖాళీగా ఉన్నట్లు చెబుతున్న 84 ఇళ్ల కేటాయింపుల చుట్టూ వివాదం నెలకొంది. ఈ ఇళ్లను ఆసరాగా చేసుకుని కొందరు వ్యక్తులు లబ్ధిదారుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆల్ ఇండియా ఎరుకల హక్కుల పోరాట సమితి ఉపాధ్యక్షుడిగా చెప్పుకుంటున్న జె. సాగర్ గంగయ్య అనే వ్యక్తి ఇళ్లు ఇప్పిస్తానని నమ్మబలికి పలువురి నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. కొందరు సగం డబ్బులు చెల్లించినప్పటికీ, మిగిలిన మొత్తాన్ని చెల్లించాలంటూ ఒత్తిడి చేస్తున్నారని వాపోతున్నారు. అయితే, ఈ ఆరోపణలకు సంబంధించి డబ్బులు చెల్లించిన ఆధారాలు, రసీదులు, లబ్ధిదారుల వివరాలు, అధికారిక కేటాయింపు ఉత్తర్వులను పరిశీలించాల్సి ఉంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి వివరణ కూడా తీసుకోవాలి.

సాగర్ గంగయ్య ఎవరు? ఆయన పేరు చెబితేనే ఇళ్ల కేటాయింపులా?

ప్రభుత్వ గృహ పథకంలో లబ్ధిదారులను ఎంపిక చేసే అధికారం అధికారికంగా ఎవరికి ఉంటుంది? జె. సాగర్ గంగయ్యకు ఇళ్ల కేటాయింపుల ప్రక్రియలో ఏదైనా అధికారిక పాత్ర ఉందా? ఆయన సిఫారసు చేసినట్లు చెబుతున్న వ్యక్తులకే ఇళ్లు కేటాయించారా? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఇల్లు పొందాలంటే డబ్బులు చెల్లించాల్సిందేనని మధ్యవర్తులు చెబుతున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. నిజంగా ఇళ్ల కేటాయింపులకు డబ్బులు వసూలు చేశారా? వసూలు చేసిన మొత్తాలు ఎవరికి అందాయి? నగదు రూపంలో తీసుకున్నారా, బ్యాంకు లావాదేవీలు జరిగాయా? డబ్బుల వసూళ్లలో మరెవరైనా సహకరించారా? అనే అంశాలపై విచారణ జరగాలని స్థానికులు కోరుతున్నారు.

ఒకవేళ అక్రమ వసూళ్లు జరిగినట్లు ఆధారాలతో తేలితే, ఆ డబ్బులు ఎక్కడికి వెళ్లాయి? ఈ వ్యవహారంలో ఎవరెవరి పాత్ర ఉంది? అనే ప్రశ్నలకూ సమాధానం లభించాల్సి ఉంది. ప్రస్తుతం ఎవరి వాటా ఎంత అనే వివరాలు నిర్ధారితంగా అందుబాటులో లేనందున, లావాదేవీలపై విచారణ ద్వారానే వాస్తవాలను తేల్చాల్సి ఉంటుంది.

ఇరవై ఏళ్లుగా ఉంటున్నా ఇళ్లు దక్కలేదా?

మన్సూరాబాద్‌లో సుమారు 20 సంవత్సరాలుగా నివసిస్తున్నామని చెబుతున్న అర్హులైన పేదలకు ఇళ్లు దక్కలేదని, ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాలకు చెందిన కొందరికి ఇళ్ల పట్టాలు వచ్చాయని బాధితులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యత్యాసంపై ప్రశ్నించినప్పుడు డబ్బులు చెల్లించిన వారికే ఇళ్లు వచ్చాయని మధ్యవర్తులు సమాధానమిస్తున్నట్లు వారు వాపోతున్నారు.

ప్రభుత్వ గృహ పథకాల ప్రధాన లక్ష్యం నిరుపేదలకు సొంతింటి సౌకర్యం కల్పించడం. అలాంటప్పుడు స్థానికంగా నివసిస్తున్న అర్హులైన కుటుంబాలకు ఇళ్లు ఎందుకు దక్కలేదు? లబ్ధిదారుల ఎంపికలో ఏ ప్రమాణాలు పాటించారు? దరఖాస్తుదారుల అర్హతలను పరిశీలించారా? స్థానిక నివాస ధ్రువీకరణకు ప్రాధాన్యం ఇచ్చారా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలి.

బి-బ్లాక్‌లోని 84 ఇళ్లకు సంబంధించిన అసలు లబ్ధిదారుల జాబితా, ఎంపిక ప్రక్రియ, కేటాయింపు ఉత్తర్వులు, పట్టాల జారీ వివరాలను పరిశీలిస్తే ఆరోపణల్లో వాస్తవాలేమిటో తేలే అవకాశం ఉంది.



రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పునర్విక్రయమా?

ఇళ్ల పట్టాలు పొందిన కొందరు వాటిని రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పథకం కింద కేటాయించిన ఇళ్లను విక్రయించడం లేదా బదిలీ చేయడంపై వర్తించే నిబంధనలను అధికారులు పరిశీలించాలి. నిబంధనల ఉల్లంఘనలు జరిగినట్లు తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

అయితే, ఈ పునర్విక్రయ ఆరోపణలను నిర్ధారించే పత్రాలు, ఒప్పందాలు లేదా ఇతర ఆధారాలు ప్రస్తుతం స్పష్టంగా అందుబాటులో లేవు. కాబట్టి సంబంధిత రికార్డులు, లావాదేవీలను పరిశీలించిన తర్వాతే వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంటుంది.

కుంట్లూరు ఇళ్ల పేరుతోనూ వసూళ్ల ఆరోపణలు!

మన్సూరాబాద్ వ్యవహారంతో పాటు కుంట్లూరులోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను చూపించి అమాయకుల నుంచి రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేసినట్లు కూడా ఆరోపణలు వస్తున్నాయి. ఇళ్లు ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకున్నారా? తీసుకుంటే ఎవరెవరి నుంచి ఎంత వసూలు చేశారు? బాధితులకు ఇళ్లు కేటాయించారా? డబ్బులు తిరిగి ఇచ్చారా? అనే అంశాలపై విచారణ జరపాలని బాధితులు కోరుతున్నారు. ఈ ఆరోపణలకు సంబంధించి బాధితుల వాంగ్మూలాలు, చెల్లింపుల ఆధారాలు, సంబంధిత ఇళ్ల కేటాయింపు రికార్డులను పరిశీలించడం అవసరం. రెండు ప్రాంతాల్లోనూ ఒకే వ్యక్తులు లేదా మధ్యవర్తులు వ్యవహరించారా అనే అంశాన్ని కూడా ఆధారాల మేరకు అధికారులు పరిశీలించాలి.

మహిళ ఆత్మహత్యాయత్నం.. బాధితుల్లో తీవ్ర ఆందోళన!

ఇళ్ల కేటాయింపు వ్యవహారంపై నెలకొన్న వివాదం నేపథ్యంలో ఇటీవల ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా, స్థానికులు అడ్డుకున్నారని సమాచారం. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు స్వతంత్రంగా నిర్ధారించాల్సి ఉంది.

ఇళ్ల కోసం డబ్బులు చెల్లించినట్లు చెబుతున్న బాధితులు, తమకు న్యాయం జరగకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ పథకం కింద ఇళ్లు పొందాలనే ఆశతో డబ్బులు చెల్లించి మోసపోయినట్లయితే, వారి ఫిర్యాదులను స్వీకరించి విచారణ చేపట్టాలని కోరుతున్నారు.

హౌసింగ్ పీడీ చంప్లా నాయక్ పాత్రపై అనుమానాలు!

ఈ వ్యవహారంలో హౌసింగ్ పీడీ చంప్లా నాయక్ పాత్రపైనా అనుమానాలు ఉన్నాయని ఎరుకల సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారుల జోక్యం లేకుండానే ఇళ్ల కేటాయింపుల వ్యవహారాన్ని హౌసింగ్ పీడీ తన ఆధీనంలో నడిపిస్తూ, సాగర్ గంగయ్యకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలు ఇంకా స్వతంత్రంగా నిర్ధారణ కావాల్సి ఉంది. సంబంధిత అధికారి పాత్రను నిర్ధారించాలంటే ఇళ్ల కేటాయింపు ఫైళ్లు, లబ్ధిదారుల జాబితాలు, అధికారిక ఉత్తర్వులు, ఫిర్యాదులపై తీసుకున్న చర్యలు పరిశీలించాలి. ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారికి తన వివరణ ఇచ్చే అవకాశం కల్పించాలి.

ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాల్లో పారదర్శకత ఉండటం అత్యవసరం. అధికారుల ప్రమేయం ఉందా లేదా అన్నది ఊహాగానాల ఆధారంగా కాకుండా, రికార్డులు మరియు విచారణలో లభించే ఆధారాల ఆధారంగా తేల్చాలి.

ప్రజావాణి ఫిర్యాదుపై చర్యలేవి?

గతంలో స్థానికులు ప్రజావాణి ద్వారా కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేయగా అధికారులు విచారణ చేపట్టినట్లు బాధితులు చెబుతున్నారు. అయినప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదుపై విచారణ ఎక్కడివరకు వచ్చింది? నివేదిక సమర్పించారా? అక్రమాలు జరిగినట్లు ఏమైనా ఆధారాలు గుర్తించారా? బాధితులకు న్యాయం చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అనే ప్రశ్నలకు జిల్లా యంత్రాంగం సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది.

ఎవరి వాటా ఎంత? అసలు వాస్తవాలు బయటపడేనా?

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో లక్షల రూపాయలు వసూలు చేసినట్లు వస్తున్న ఆరోపణలు నిజమైతే, ఆ డబ్బులు ఎక్కడికి వెళ్లాయన్నది కీలకమైన ప్రశ్న. వసూళ్లలో ఎవరి పాత్ర ఎంత? ఎవరైనా అధికారులకు డబ్బులు చెల్లించారా? ఎవరైనా మధ్యవర్తులకు సహకరించారా? అనే అంశాలను ఆధారాలతో విచారించాలి.

డబ్బులు చేతులు మారినట్లు ఆధారాలు లేకుండా ఎవరి వాటా ఎంత అనే విషయాన్ని నిర్ధారించడం సాధ్యం కాదు. అయితే, బాధితుల ఆరోపణలపై సమగ్ర విచారణ చేపట్టి, అవసరమైతే సంబంధిత లావాదేవీలను పరిశీలించి వాస్తవాలను బయటపెట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

అర్హులకు ఇళ్లు.. అక్రమాలకు పాల్పడినట్లు తేలితే చర్యలు!

నాంచారమ్మనగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై సమగ్ర విచారణ జరపాలని బాధితులు, ఎరుకల సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వారికి న్యాయం చేయాలని, అనర్హులకు కేటాయింపులు జరిగినట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఇళ్ల పేరుతో డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులపై విచారణ జరిపి, వసూళ్లు జరిగినట్లు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే హౌసింగ్, రెవెన్యూ శాఖల రికార్డులను పరిశీలించి, కేటాయింపుల ప్రక్రియలో ఏవైనా అక్రమాలు జరిగాయా అనే అంశాన్ని తేల్చాలని కోరుతున్నారు.

పేదల సొంతింటి కలకు ధర నిర్ణయిస్తున్నది ఎవరు? ప్రభుత్వ ఇళ్ల కేటాయింపుల్లో అర్హతే ప్రామాణికమా, లేక డబ్బులే ప్రామాణికమా? సాగర్ గంగయ్య పాత్ర ఏమిటి? అధికారుల పాత్రపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవాలేమిటి?

ఈ ప్రశ్నలకు సమాధానం లభించాలంటే సమగ్ర విచారణ జరగాలి. బాధితులకు న్యాయం చేయడంతో పాటు, ప్రభుత్వ గృహ పథకాల కేటాయింపులు పారదర్శకంగా జరిగేలా జిల్లా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి.

మరింత లోతుగా మరో విశ్లేషణ వార్తతో.....

జెన్‌జీ నిరసనలతో ఒత్తిడిలో మోదీ సర్కార్!

-రానున్న రోజుల్లో యువత నుంచి మరింత అసమ్మతి

-ఏసీఎల్ఈడీ ప్రాజెక్ట్ అధ్యయనంలో వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబర్-16 (వార్త సంధ్య)

వారిని అడ్డుకోవడానికి 10,000 మందికిపైగా భద్రతా సిబ్బందిని మోహరించినప్పటికీ గత వారం దేశంలోని యువ నిరసనకారులు బారికేడ్లను దాటి ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ తమను అడ్డుకోవడానికి ప్రయత్నించిన పోలీసు అధికారులతో ఘర్షణ పడ్డారు. నరేంద్ర మోదీ ప్రభుత్వంపై అసమ్మతి పెరుగుతుండటం, జెన్‌జీ(యువత) వీధుల్లోకి పోటెత్తుతుండటంతో ఈ ఏడాది దేశంలో వీధి నిరసనలు గత దశాబ్దంలో ఎన్నడూ లేనంత ఎక్కువగా ఉండే అవకాశం ఉందని స్వతంత్ర సంస్థ ఆర్మ్డ్ కాన్ఫ్లిక్ట్ లొకేషన్ అండ్ ఈవెంట్ డాటా(ఏసీఎల్ఈడీ) ప్రాజెక్ట్ పేర్కొంది. యువత చేపట్టిన నిరసనలు, ప్రతిపక్షానికి పెరుగుతున్న మద్దతు ఇవి 2014లో మోదీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆయన ఎదుర్కొంటున్న అత్యంత తీవ్రమైన సంక్షోభమని విశ్లేషకులు పేర్కొంటున్నారు.దేశంలోని 100 కోట్ల



మంది ఓటర్లలో 30 ఏండ్ల లోపు వయస్సు గలవారు దాదాపు నాలుగో వంతు ఉన్నారు. అయినప్పటికీ ఆయన ప్రభుత్వం ప్రస్తుతం స్థిరంగానే ఉంది. తదుపరి సాధారణ ఎన్నికలు 2029 వరకు జరిగే అవసరం లేదు. దేశం అకస్మాత్తుగా తన గళాన్ని కనుగొన్నది అని సామాజిక కార్యకర్త యోగేంద్ర యాదవ్ అన్నారు. ఇది మోదీ పాలన అంతానికి ఆరంభమని నేను అనను. కానీ ఇది కచ్చితంగా పతనానికి నాంది అని ఆయన పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి(సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌పై రాజధాని ఢిల్లీ, ఇతర ప్రాంతాలలో నిరసనలు కేంద్రీకృతమయ్యాయి.

భయపడని యువత

మోదీకి బలమైన నాయకుడనే ముద్ర ఉంది. అంతేగాకుండా ఆయన ప్రభుత్వం గతంలో భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసే వర్గాలపై కఠినంగా వ్యవహరించింది. దీనికి వీధుల్లో ఉన్న యువత ఏమాత్రం చలించడం లేదు. మోదీ శకంలో దేశవ్యాప్తంగా ప్రతిధ్వనించిన మొట్టమొదటి యువజన ఉద్యమం కాక్రోచ్ జనతా పార్టీ ఆవిర్భావంతో ఈ నిరసనలు ఊపందుకున్నాయి.

వార్తసంధ్య
www.vaarthasandhya.com



రా అండ్ రస్టిక్ యాక్షన్
లవ్ స్టోరీతో రానున్న 'డానీ'..
-నవంబర్ 13న గ్రాండ్ రిలీజ్!



టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథాంశాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యువ హీరో ఆశిష్ గాంధీ, టాలెంటెడ్ డైరెక్టర్ కళ్యాణ్‌జీ గోగణ కాంబినేషన్‌లో వస్తోన్న మోస్ట్ అంటెసిపేటెడ్ మూవీ 'డానీ'. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'నాటకం' సినిమా ఎలాంటి సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పుడు అదే జోరుతో అంతకుమించిన ఇంటెన్సివ్ కంటెంట్‌తో ఈ కొత్త సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. రిజ్వాన్ ఎంటర్టైన్మెంట్, కళ్యాణ్‌జీ కంటెంట్ పిక్చర్స్ పతాకాలపై ప్రముఖ నిర్మాత రిజ్వాన్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రొమాంటిక్, క్రైమ్, రా అండ్ రస్టిక్ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంపై ట్రేడ్ సర్కిల్స్‌లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ స్లైక్ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. సినిమాలోని బోల్డ్ కంటెంట్, రా అండ్ రస్టిక్ మేకింగ్ స్టైల్ యూత్‌ను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సాధారణ ప్రేమ కథలకు భిన్నంగా, మనిషి జీవితంలో ఉండే అలవాట్లకు, అతను మనసారా కోరుకునే ప్రేమకు మధ్య జరిగే భావోద్వేగ సంఘర్షణే ఈ చిత్రానికి ప్రధాన హైలైట్ కానుంది. ఓ వ్యక్తి తన జీవితంలో అలవాటు చేసుకున్న పద్ధతులు అతని గమ్యభావితాన్ని ఎలా మార్చాయి? ఆ వ్యక్తి నిజమైన ప్రేమలో పడిన తర్వాత తన జీవితంలో ఎలాంటి పెనుమార్పులు వచ్చాయి? ఈ రెండు విభిన్నమైన ధోరణుల మధ్య నలిగిపోయే పాత్రల ప్రయాణం ఎలా సాగిందనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సినిమాను అత్యంత సహజంగా తెరకెక్కించారు. ఈ చిత్రంలో ఆశిష్ గాంధీ సరసన సేజల్ గుప్తా హీరోయిన్‌గా నటిస్తుండగా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మేకర్స్ తాజాగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచేసింది. హీరో హీరోయిన్ల డిఫరెంట్ లుక్స్, పోస్టర్ డిజైన్ తీరు సినిమా నేపథ్యాన్ని కళ్లకు కట్టినట్లు చూపుతున్నాయి. ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్ అందిస్తున్న బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలవనుందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఏకే ఆనంద్ సినిమాటోగ్రఫీ, మణికాంత్ ఎడిటింగ్ బాధ్యతలు అద్భుతంగా నిర్వర్తించారు. కొల్లి గోపాల కృష్ణ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రానికి ఖుషి, సుధాకర్ గోడ సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. భార్గవ్ తోట ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, రామ్ సుకర మరియు కళ్యాణ్‌జీ గోగణ యాక్షన్ కొరియోగ్రఫీ అందించగా, సాయిరామ్ జల్లా కో-డైరెక్టర్‌గా సేవలందించారు. రిథమ్ స్టూడియోస్ సౌండ్ డిజైన్ చేయగా, కోటి వర్క్స్ పబ్లిసిటీ డిజైన్స్ అందించారు. సాయి సతీష్ పీఆర్వోగా వ్యవహరిస్తున్నారు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ రా అండ్ రస్టిక్ రొమాంటిక్ క్రైమ్ డ్రామా 'డానీ' సినిమాను ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 13న ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

సెట్స్‌పైకి 'కల్కి-2'



ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న సైన్స్‌ఫిక్షన్ 'కల్కి 2898ఏడీ' చిత్రానికి కొనసాగింపుగా రెండో భాగం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. సీక్వెల్‌ను అక్టోబర్ రెండోవారంలో సెట్స్‌పైకి తీసుకొస్తున్నామని దర్శకుడు నాగ్‌అశ్విన్ గతంలోనే వెల్లడించారు. తాజా సమాచారం ప్రకారం గురువారం ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలైందని, ఇందులో ప్రభాస్‌తో పాటు ప్రధాన తారాగణం పాల్గొంటున్నారని తెలిసింది. హైదరాబాద్‌లోనే భారీ షెడ్యూల్‌కు ప్లాన్ చేసినట్లు తెలిసింది. సీక్వెల్‌లో కథా పరిధి మరింత పెద్దగా ఉంటుందని, విజువల్ ఎఫెక్ట్స్ అబ్బురపరుస్తాయని అంటున్నారు. ఈ సినిమా నుంచి దీపికా పడుకోన్ తప్పుకోవడంతో ఆమె స్థానంలో సాయిపల్లవి నటించనున్నట్లు వార్తలొస్తున్నాయి. 'కల్కి' తొలిభాగం వెయ్యికోట్ల పైచిలుకు వసూళ్లతో సంచలనం సృష్టించడంతో సీక్వెల్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

వాటి గురించి
ఇప్పుడే చెప్పలేను

సాధారణంగా ఎక్కువమంది హీరోయిన్లు 'మేం తింటాం కానీ వంట చేయలేం' అంటుంటారు. కానీ శ్రీలీల మాత్రం ఎలాంటి వంటనైనా ఈజీగా చేసేస్తానంటున్నది. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో తనలోని పాకశాస్త్ర నైపుణ్యం గురించి శ్రీలీల మాట్లాడింది. 'నాకు సాంబారు, కొబ్బరన్నం, కుర్మాకూర.. ఇలా చాలా వంటలు వచ్చు. అయితే.. ఎలాంటి వెరైటీ వండినా.. పెరుగన్నం మాత్రం నా మెనూలో పక్కగా ఉండాల్సిందే.చిన్నప్పట్నుంచీ పెరుగన్నమంటే చాలా ఇష్టం' అని శ్రీలీల పేర్కొన్నారు. సినిమాల్లో ఎక్కువగా కనిపించడం లేదేంటి? అనడిగితే.. 'గత కొన్ని రోజులుగా షూటింగులతో బిజీగా ఉన్నాను. నేను చేస్తున్న సినిమాలకు చెందిన వివరాల గురించి యూనిట్ సభ్యులు అధికారికంగా ప్రకటించలేదు. అందుకే ఆ సినిమాల గురించి నేను ఇప్పుడే చెప్పలేను. ప్రస్తుతానికైతే రెండ్రోజులు బ్రేక్ దొరికింది. ఈ విలువైన సమయాన్ని ఫ్యామిలీతో స్పెండ్ చేస్తున్నా' అంటూ చెప్పుకొచ్చారు శ్రీలీల

హాలీవుడ్ విజువల్ ఫీస్ట్
'నార్నియా' ట్రైలర్ వచ్చేసింది.!



ప్రముఖ హాలీవుడ్ దర్శకురాలు బార్బీ ఫేమ్ గ్రెటా గెర్విగ్ తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక ఫాంటసీ చిత్రం 'నార్నియా: ది మెజీషియన్స్ నెఫ్యూ'. ఈ సినిమా ట్రైలర్‌ను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. సీ.ఎస్. లూయిస్ రాసిన ప్రసిద్ధ నవల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంపై సినిమా ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. మాయాజాలం, ఉత్కంఠభరిత సన్నివేశాలు మరియు అద్భుతమైన పాత్రలతో ప్రేక్షకులను మరో అద్భుత లోకంలోకి తీసుకెళ్లేందుకు ఈ చిత్రం సిద్ధమవుతోంది. ఇక ఈ సినిమా 2027 ఫిబ్రవరి 12న ఇండియాలో ఘనంగా థియేటర్లలో విడుదల కాబోతుంది.ఈ చిత్ర ట్రైలర్‌లో నార్నియా అనే అద్భుత ప్రపంచాన్ని అత్యంత సుందరంగా పరిచయం చేశారు. ఈ సినిమాలో డేవిడ్ మెక్‌కెన్నా డిగరీ కిర్క్ పాత్రలో, బీట్రైస్ క్యాంప్‌బెల్ పాలీ ప్లమ్మర్ పాత్రలో నటిస్తున్నారు. వీరిద్దరి సాహసోపేత ప్రయాణమే నార్నియా అనే మాయా ప్రపంచంలోకి దారితీస్తుంది. అలాగే ఎమ్మా మాకీ యువ జాడిస్ పాత్రలో, అనుభవజ్ఞుడైన నటుడు డేనియల్ క్రెయిగ్ అంకుల్ ఆండ్రూ పాత్రలో అలరించనున్నారు. వీరితో పాటు కేరీ ముల్లిగన్, కోబ్నా హోల్డ్‌బ్రూక్-స్మిత్, ప్రఖ్యాత నటి మెరిల్ స్ట్రీప్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రలు పోషిస్తున్నారు.గతంలో 'బార్బీ' వంటి ప్రపంచవ్యాప్తంగా సంచలన విజయం సాధించిన చిత్రాన్ని అందించిన ప్రతిభావంతురాలైన గ్రెటా గెర్విగ్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్ పోస్టర్లు సినిమాపై ఆసక్తిని పెంచగా, తాజాగా విడుదలైన ట్రైలర్‌తో చిత్రంలోని పాత్రలు మరియు కథా ప్రపంచంపై ప్రేక్షకులకు మరింత స్పష్టత వచ్చింది. సీ.ఎస్. లూయిస్ రచించిన 'ది క్రానికల్స్ ఆఫ్ నార్నియా' పుస్తకాల ప్రచురణ క్రమంలో 'ది మెజీషియన్స్ నెఫ్యూ' ఆరో పుస్తకమైనప్పటికీ, కథాక్రమం ప్రకారం ఇది ప్రసిద్ధ చిత్రం 'ది లయన్, ది విచ్ అండ్ ది వార్డ్‌రోబ్'కు ముందు జరిగే సంఘటనలను వివరిస్తుంది. అసలు నార్నియా ప్రపంచం ఎలా ఆవిర్భవించిందనే ప్రధానాంశాన్ని ఈ చిత్రం కళ్లకు కట్టినట్లు చూపించనుంది. ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ భారీ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ రీలీజింగ్ ఇంటర్నేషనల్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా పంపిణీ చేస్తోంది. నార్నియా కొత్త లోకాన్ని అనుభవించడానికి ప్రేక్షకులు 2027 ఫిబ్రవరి 12 వరకు వేచి చూడాల్సిందే.

నిధి అన్వేషణలో 'వృషకర్మ'

అగ్ర కథానాయకుడు నాగచైతన్య నటిస్తున్న మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ'. మీనాక్షి చౌదరి కథానాయిక. కార్తీక్ దండు దర్శకత్వంలో బీవీఎస్ఎన్ ప్రసాద్‌తో కలిసి అగ్ర దర్శకుడు సుకుమార్ నిర్మిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. ఈ విషయాన్ని తెలియజేస్తూ గురువారం మేకర్స్ ఓ ప్రకటనను విడుదల చేశారు.విడుదలకు ఇంకా 50రోజులు మాత్రమే సమయం ఉండటంతో ఓ సరికొత్త పోస్టర్‌ని కూడా విడుదల చేశారు.స్టైలిష్‌గా, యాక్షన్ అవతార్‌లో పదునైన కత్తులు అమర్చబడ్డ ఓ లోహపు తాడును ఆయుధంగా చేతబట్టి కనిపిస్తున్న నాగచైతన్యను ఈ పోస్టర్‌లో చూడొచ్చు. ఆయన చుట్టూ ఉన్న వాతావరణం తుఫానుని తలపిస్తున్నది. నిధి అన్వేషణ నేపథ్యంలో మైథాలజీ, అడ్వెంచర్ అంశాలతో.. ఎవరూ టచ్ చేయని పాయింట్‌తో భారీ స్థాయిలో ఈ సినిమా తెరకెక్కుతున్నదని మేకర్స్ తెలిపారు. నాగచైతన్య కెరీర్‌లోనే అత్యధిక బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ సినిమాకు ప్రీరిలీజ్ బిజినెస్ కూడా భారీగా జరిగిందని మేకర్స్ చెప్పారు. స్పర్ష్ శ్రీవాస్తవ విలన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రాగుల్ డి.హెరియన్, సంగీతం: అజనీష్ బి.లోక్‌నాథ్, సమర్పణ: బాపినీడు, నిర్మాణం: శ్రీవెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్.

The Publisher, Editor seggem kiran kumar 8-6-128/m,TKR collage road , Nandanavanam colony, kharmanghat,Rangareddy, Telangana - 500079.
mail : vaarthasandhya@gmail.com, www.vaarthasandhya.com epaper.vaarthasandhya.com. Cell : 73961 22101 , 99517 51662.